

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com


# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 283 | కర్నూలు | ఆదివారం నవంబర్ 09 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi




## అనుకున్న సమయానికే అమరావతికి క్వాంటమ్ కంప్యూటర్: చంద్రబాబు

అమరావతి, నవంబర్ 8(శ్రీచక్ర) : విశాఖలో ఈ నెల 14, 15 తేదీల్లో జరిగే పెట్టుబడుల సదస్సు ఈసారి నిర్మాణాత్మకంగా జరగనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. ప్రెజెంటేషన్, ఎగ్జిక్యూషన్, ఎగ్జిబిషన్, ఒప్పందాలు ఇలా వివిధ రూపాల్లో రెండు రోజుల పాటు సదస్సు సాగనుందన్నారు. ప్రజలకు అధునాతన అవసరాలు, అత్యాధునిక సాంకేతిక అంశాలపై అధ్యయనం కూడా ఉంటుందని తెలిపారు.ప్రతి వ్యక్తి అకౌంటబిలిటీ పరిధిలోకి వచ్చి రాష్ట్ర స్థాయి నుంచి గ్రామస్థాయి వీఆర్వోల వరకూ బాధ్యతగా పనిచేసేలా చర్యలు తీసుకుంటామని సీఎం అన్నారు. ఈ విధానం వల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని చెప్పుకొచ్చారు. ఇప్పుడు జరుగుతున్న ఒప్పందాలకు, పెట్టుబడుల సదస్సుకు సంబంధం లేకుండా దేనికదే విడివిడిగా నడుస్తాయన్నారు. పెట్టుబడుల సాధనలో మంత్రి నారా లోకేష్(ఓతినితిబబివతీ ఔజీతీజీ ఒనీనివబ్బ) క్రియాశీలకంగా వ్యవహరిస్తూ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వచ్చే ప్రముఖులు, పెట్టుబడిదారులకు విశాఖ సదస్సు కొత్త అనుభూతినిస్తుందని తెలిపారు. క్వాంటమ్ కంప్యూటర్ సిద్ధమైందని.. ఇక షిప్మెంటే మిగిలిందని వెల్లడించారు. అనుకున్న సమయానికి క్వాంటమ్ కంప్యూటర్ అమరావతికి వచ్చేలా అడ్డంకులు అధిగమిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు.

**జాగ్రత్తగా పరిష్కరిస్తాం...:** సమస్య ఎందుకు పరిష్కారం కావట్లేదో.. బాధితుడికి స్పష్టంగా అర్థమయ్యేలా తెలిపే విధానం తెస్తామన్నారు. కిందిస్థాయిలో ఉన్న అవినీతి నిర్మూలనకు సమగ్ర చర్యలు చేపడుతున్నామని సీఎం తెలిపారు. ముందు పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలు పరిష్కరించాల్సి ఉందని.. దీనిపై ఇప్పటికే అధికారులకు ఆదేశాలిచ్చామని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల రెవెన్యూ అంశాలు సంక్లిష్టంగా మారాయని అన్నారు. సున్నితమైన అంశాలను జాగ్రత్తగా పరిష్కరించాల్సి ఉందని చెప్పుకొచ్చారు.

ప్రజాదర్బార్‌లు నిర్వహించాల్సిందే..: 22ఏ నిషేధిక జాబితా భూములపైనా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని సీఎం తెలిపారు.ఎమ్మెల్యేలు విధిగా ప్రజాదర్బార్‌లు నిర్వహించాల్సిందే అని... ప్రజా సమస్యలు పట్టించుకోమంటే కుదరదని స్పష్టం చేశారు. లోకేష్ ఆదేశాల తర్వాత ఎమ్మెల్యేల్లో కదలిక వచ్చి అన్ని నియోజకవర్గాల్లో ప్రజా దర్బార్‌లు నిన్న జరిగాయన్నారు. సమస్య తన వద్దకు వస్తేనే పరిష్కారమవుతుందనే భావన ఉండకూడదని అన్నారు. ప్రతీ సమస్య ఎక్కడికక్కడ పరిష్కారమయ్యే వ్యవస్థను ఏర్పాటు చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## దూసుకెళ్తున్న నాలుగు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళు..



(శ్రీచక్ర) భారత ప్రధాని నరేంద్ర మోడీ నేడు రైలు ప్రయాణికులకు 4 వందే భారత్ రైళ్లను ప్రారంభించి శుభవార్త చెప్పారు. ఉత్తరప్రదేశ్లోని తన పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసి నుండి నాలుగు కొత్త వందే భారత్ ఎక్స్ప్రెస్ రైళ్లను జెండా ఊపి ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. నాలుగు వందే భారత్ రైళ్ళను ప్రారంభించిన ప్రధాని మోదీ బెనారస్ ఖజురహో, లక్నో సహారాన్పూర్, ఫిరోజ్పూర్ ఢిల్లీ, ఎర్నాకులం బెంగళూరు మార్గాలలో ఈ వందే భారత్ ఎక్స్ప్రెస్ రైళ్లను ఆయన ప్రారంభించారు. ప్రారంభోత్సవం తర్వాత ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ వందే భారత్ రైళ్లు ప్రజలకు కనెక్టివిటీని మెరుగుపరుస్తాయి అని, ఎక్కువ సౌకర్యాలను అందిస్తాయని ప్రధాని మోడీ వెల్లడించారు. రైల్వే పురోగతిపై మాట్లాడిన మోదీ వందే భారత్, నమో భారత్, అమృత భారత్ వంటి రైళ్లు కొత్తతరం భారతీయ రైల్వేలకు పునాది వేస్తున్నాయని ఆయన అన్నారు. వందే భారత్ రైళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మరియు యోగి ఆదిత్యనాథ్ హాజరయ్యారు.అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వృద్ధిలో మౌలిక సదుపాయాలు ఒక ప్రధాన అంశంగా ప్రధాని మోదీ పేర్కొన్నారు. అభివృద్ధిలో భారత్ దూసుకుపోతుందన్న మోదీ భారతదేశం కూడా అభివృద్ధి మార్గంలో వేగంగా కదులుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అభివృద్ధి సదుపాయాలు అంటే కేవలం రహదారులు పెద్ద వంతెనలు మాత్రమే కాదని రైల్వే కూడా అని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి వ్యవస్థలు ఎక్కడైనా అభివృద్ధి చేస్తే, అది ఆ ప్రాంత అభివృద్ధికి దోహదం చేస్తుందని ప్రధాని మోదీ వెల్లడించారు. ప్రత్యక్ష కనెక్టివిటీని పెంచుతున్న వందే భారత్ ప్రస్తుతం బెనారస్ ఖజురహో వందే భారత్ రైలు ప్రత్యక్ష కనెక్టివిటీని ఏర్పాటు చేస్తుందని, ప్రస్తుతం నడుస్తున్న ప్రత్యేక రైళ్ల తో పోలిస్తే రెండు గంటల 20:40 నిమిషాలు ఆదా అవుతుందని ఇప్పటికే రైల్వే వెల్లడించింది. ఒక బెనారస్ ఖజురహో రైలు మాత్రమే కాదు ఈరోజు ప్రారంభించబడిన మిగతా రైళ్లు కూడా ప్రయాణ సమయాన్ని తగ్గించి మంచి మౌలిక వసతులను కల్పిస్తాయని భారతీయ రైల్వే వెల్లడించింది. ప్రయాణ సమయాన్ని తగ్గిస్తున్న వందే భారత్ రైళ్ళు లక్నో సహారాన్పూర్ వందే భారత్ రైలు దాదాపు 7.45 నిమిషాల్లో ప్రయాణాన్ని పూర్తి చేసి, గంట సమయాన్ని ఆదా చేస్తుందని పేర్కొంది. ఫిరోజ్పూర్ ఢిల్లీ వందే భారత్ రైలు ఆరు గంటల నలభై నిముషాలలో ప్రయాణాన్ని పూర్తి చేస్తుందని, ఇది కూడా ప్రయాణ సమయాన్ని ఆదా చేస్తుందని వెల్లడించింది. రైళ్ళను జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ ఎర్నాకులం బెంగళూరు వందే భారత్ ప్రయాణ సమయాన్ని రెండు గంటలకు పైగా తగ్గిస్తుందని, ఇది ఎనిమిది గంటల నలభై నిమిషాలలో ప్రయాణాన్ని పూర్తి చేస్తుందని రైల్వే వెల్లడించింది. మొత్తంగా ఈ నాలుగు రైళ్ళను ప్రారంభించి ప్రధాని మోదీ జాతికి అంకితం చేయడంతో, ప్రయాణాలు ప్రారంభమయ్యాయి.

## డిసెంబర్ 1 నుంచి 19 వరకు
## పార్లమెంట్ శీతాకాల సమావేశాలు




న్యూఢిల్లీ, నవంబర్ 8(శ్రీచక్ర) : భారత పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి డిసెంబర్ 19వ తేదీ వరకు జరగనున్నాయి. మొత్తం 19 రోజులు సమావేశాలు కొనసాగుతాయి. ఈ తేదీలను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజూ అధికారికంగా ప్రకటించారు.ప్రభుత్వ సిఫారసు మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సమావేశాలకు ఆమోదం తెలిపారని కేంద్రమంత్రి తెలిపారు. దీనికి సంబంధించి రిజిజూ తన చీ ఖాతాలో వెల్లడించారు. మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగే నిర్మాణాత్మక, అర్థవంతమైన సమావేశాల కోసం తాను ఎదురుచూస్తున్నానని మంత్రి అన్నారు.ఈ సమావేశంలో కీలక బిల్లులు, ఆర్థికాంశాలపై చర్చలు, ప్రశ్నోత్తరాలు జరగనున్నాయి. ప్రతిపక్షాలు అనేక అంశాలపై కేంద్రానికి లోతైన ప్రశ్నలు సంధించే అవకాశం ఉంది. గత సమావేశాల్లో లాగానే ఈసారీ రాజకీయ వేడి రగిలే అవకాశం ఉంది.ఈ శీతాకాల సమావేశాలు 18వ లోక్‌సభకు మరింత కీలకమని, ప్రజా సమస్యలు, దేశ అభివృద్ధి అంశాలపై చర్చ జరిగి, కొత్త చట్టాలు రూపొందే అవకాశం ఉందని రిజిజూ చెప్పారు. పార్లమెంట్ సమావేశాలు సఫలం కావాలని, ప్రజలకు మేలు చేకూర్చాలని ఆశిస్తున్నామని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి తన సందేశంలో పేర్కొన్నారు.




న్యూఢిల్లీ:(శ్రీచక్ర) జమ్మూకశ్మీర్‌లో భద్రతా దళాలు ఇద్దరు ఉగ్రవాదులను మట్టుపెట్టాయి. కుప్వారా జిల్లాలో శనివారం ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. జిల్లాలోని కీరన్ సెక్టర్‌లో ఉగ్రమూకలు చొరబాట్లకు ప్రయత్నిస్తున్నాయన్న నిఘా సమాచారంతో భద్రతా దళాలు శుక్రవారం రంగంలోకి దిగాయి. ఈ క్రమంలో శనివారం భద్రతాదళాలు తమ కంటపడగానే ఉగ్రమూకలు కాల్పులకు తెగబడ్డాయి. ప్రతిగా భద్రతాదళాలు కూడా కాల్పులు జరిపి ఉగ్రవాదులను మట్టుపెట్టాయి. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించాయి. ప్రస్తుతం పరిసర ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నాయి కాగా, నెల రోజుల క్రితం కూడా కుప్వారాలో ఉగ్రవాదులు భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించారు. భద్రతా దళాలు దీటుగా స్పందించి ఇద్దరు ఉగ్రవాదులను మట్టుపెట్టాయి. అనుమానాస్పద కదలికలు కనిపించడంతో భద్రతా దళాలు అప్రమత్తమై వారిని అంతమొందించాయని అధికారులు తెలిపారు. భారత్, పాక్ మధ్య జమ్మూకశ్మీర్‌లో 740 కిలోమీటర్ల మేర నియంత్రణ రేఖ ఉన్న విషయం తెలిసిందే. బారాముల్లా, కుప్వారా, బందిపొరా జిల్లాలతో పాటు జమ్మూ జిల్లాలోని కొంత భాగంలో నియంత్రణ రేఖ ఉంది.

## భైరవానితిప్ప ప్రారంభించింది టీడీపీయే

### పూర్తి చేసేది కూడా తామే
### భక్త కనకదాసు జయంతిలో మంత్రి లోకేశ్



అనంతపురం,నవంబర్8(శ్రీచక్ర) : భైరవానితిప్ప ప్రారంభించింది టీడీపీయేనని.. పూర్తి చేసేది కూడా టీడీపీనేనని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. భక్త కనకదాస జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. భక్త కనకదాస జయంతి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస సమాజ చైతన్యానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. తన కీర్తనలు, రచనలతో ఆధ్యాత్మిక విలువలు పెంపొందించారని చెప్పారు. ఆ మహనీయుని జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. భగవాన్ కృష్ణుడిని కూడా కనకదాసు తన వైపు తిప్పుకున్నారని కొనియాడారు. అహంకారం ఎప్పుడు తగ్గుతుందో ఆరోజే మోక్షం కల్గుతుందని కనకదాస చెప్పారు. కల్యాణదుర్గంలో రాష్ట్ర స్థాయి భక్త కనకదాస జయంతిలో పాల్గొనడం, భక్త కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆర్డీటీకి త్వరలోనే ఎఫ్ సీఆర్ఏ రెన్యూవల్ చేయిస్తున్నామని లోకేష్ తెలిపారు. ఆర్డీటీ సంస్థకు మరింత ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాకు తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటుందని చెప్పారు. తమ తాత, మామయ్యలను గెలిపించి అసెంబ్లీకి పంపారని గుర్తుచేశారు. ఈ నేలకు తాము ఎంత చేసినా తక్కువే అని చెప్పారు. జీవితాంతం జిల్లా ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. కురుబలు ఎప్పటికీ తెలుగుదేశం పార్టీ వైపు ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. కురుబలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 300కోట్లు ఇచ్చామన్నారు. కురుబలకు రాజకీయంగా, ఆర్థికంగా స్వాతంత్రం తెచ్చింది టీడీపీనేనని చెప్పారు. 2019 నుంచి 24 వరకు చీకటి రోజులు చూశామని లోకేష్ విమర్శించారు. అనేక మంది బీసీలపై దాడులు, హత్యలు చేశారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందుకే బీసీలు 94 శాతం ఓట్లు వేసి టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చారని చెప్పారు. భక్త కనకదాసుకు ఆలయాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. పూజారులకు గౌరవ వేతనం కూడా ఇస్తామన్నారు. వచ్చే 12నెలల్లో కురుబ భవనాలన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తనకు సోదర సమానమైన పవన్ కళ్యాణ్ తో మాట్లాడి కురుబలకు న్యాయం చేస్తామన్నారు.

# సంపాదకీయం

## ఏఐ.. వరమా?శాపమా

ప్రస్తుతం ప్రపంచాన్ని శాసించే దిశగా పయనిస్తున్న అత్యాధునిక సాంకేతికత కృత్రిమ మేధ (ంఎ) యుగంలో జీవిస్తున్నాం. ఈ మధ్యకాలంలో విడుదలవుతున్న దాదాపు ప్రతి సాధనం (సాఫ్ట్‌వేర్) ఏఐ వెర్షన్‌ను అందిస్తూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఒక సర్వే ప్రకారం, ప్రతి ఇద్దరు భారతీయుల్లో ఒకరు ఏదో ఒక రూపంలో ఏఐ సాంకేతికతను ఉపయోగిస్తున్నారట! ఒక్క ఏఐ అనే కాదు ఏ సాంకేతికత అయినాసరే దాన్ని'మానవాళికి వరం' అంటూ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నారు! అయితే, ప్రతివ్యక్తికీ మోసగించే ప్రవృత్తి కూడా ఒకటి ఉంటుందని మరోపక్క శాస్త్రాలు హెచ్చరిస్తున్నాయి! ఇలాంటి పరిస్థితుల్లో, మనం ఏఐని సంపూర్ణంగా విశ్వసించగలమా?భగవద్గీత ప్రకారం, ప్రతీ ఆవిష్కరణ భగవంతుడు ప్రేరేపించిన బుద్ధితో ప్రకృతిలో సూక్ష్మ నియమాలను కనుగొనడం ద్వారా లభిస్తుంది. ప్రతి సాంకేతిక ఆవిష్కరణ ఒక కత్తితో పోల్చదగినది. ఒక వైద్యుడు కత్తిని ఉపయోగించి ఆపరేషన్ చేసి వ్యక్తి ప్రాణాలను కాపాడగలడు. ఒక దుర్మార్గుడు అదే కత్తిని మరోవ్యక్తి ప్రాణాలను తీసేందుకూ ఉపయోగించగలడు. కాబట్టి, ఇక్కడ ప్రశ్న కత్తి మంచిదా, చెడ్డదా అని కాదు. దాన్ని ఎలా ఉపయోగిస్తారన్నదే అసలు విషయం. అదే విధంగా, ఏఐ సాంకేతికత స్వతహాగా మంచిదికానీ చెడ్డదికానీ కాదు. దాన్ని ఎలా ఉపయోగిస్తారన్నదే ముఖ్యం. ప్రపంచంపై ఆధిపత్యం చెలాయించేందుకా, లేదా ధనికులుగా మారేందుకా! భగవత్ సంబంధితమైన సాంస్కృతిక విలువలను ప్రోత్సహించి సమాజంలో మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించేందుకా?కృత్రిమ మేధస్సు (ంఎ), అణుశక్తి, ఇతర శక్తిమంతమైన సాంకేతికత ఏదైనా సరే, దానిని కేవలం స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తే కలిగే దుష్పరిణామాలను గురించి హరేకృష్ణ ఉద్యమ సంస్థాపక ఆచార్యులైన శ్రీల ప్రభుపాదుల వారు తమ భగవద్గీత భాష్యంలో స్పష్టంగా హెచ్చరించారు. భౌతిక ప్రపంచంలో సాధ్యమైనంత వరకు సుఖం అనుభవించాలని ప్రయత్నిస్తూ, ఇంద్రియ సుఖాల కోసం ఏదో ఒక కొత్త దాన్ని కనిపెట్టడంలోనే వాళ్లు ఎల్లప్పుడూ నిమగ్నులై ఉంటారు. అలాంటి భౌతిక పరిశోధన ఫలితాలు మానవ నాగరికత పురోభివృద్ధిగా పరిగణించినప్పటికీ, ప్రజలు రోజురోజుకూ హింసాప్రాయులుగా, క్రూరులుగా తయారవుతున్నారు. జంతువుల పట్ల, సాటి మనుషుల పట్ల హింసా ప్రవృత్తిని పెంచుకుంటున్నారు. తోటి జీవులతో ఎలా మెలగాలో వారికి తెలియడం లేదు. తమ పరిశోధనల ద్వారా అందరికీ వినాశనాన్ని చేకూర్చే వస్తువులను కనిపెట్టే వాళ్లు ప్రపంచానికి శత్రువులుగా పరిగణన పొందుతారు.మనిషి పుటింది మొదలు గిట్టే వరకు సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తూనే ఉంటుంది. మనిషి తన మేధస్సుకు, మనుగడకు ఎదురయ్యే ప్రతి సమస్యలను, సవాళ్ళను అధిగమించి ఎప్పటికప్పుడు వాటిని అవకాశాలుగా మార్చుకుంటూనే వస్తున్నాడు. తాజాగా కృత్రిమ మేధస్సు (ఏఐ) మానవునికి సవాల్‌గా మారుతుందా అన్నది ఆలోచించాల్సిన అంశం.తన శారీరక శ్రమను తగ్గించుకోవడానికి అనేక రంగాల్లో పరిశోధనలు చేసి వాటికి పరిష్కార మార్గాలు కనుగొన్నాడు. ఇప్పుడు ప్రపంచాన్ని ఊపేస్తున్న ఏఐ కూడా మానవ సృష్టే అన్న విషయం మరువొద్దు. తన సౌలభ్యం కోసం సృష్టించిన ఏఐ ఇవాళ సొంతంగా ఆలోచిస్తూ నిర్ణయాలు తీసుకోవడమే కాదు అత్యంత వేగంగా, దోషరహితంగా పనిచేస్తుంది. మరి ఏఐ వరమా? శాపమా అన్న విషయాన్ని గమనిస్తే.. ఏఐ వచ్చి న తర్వాత సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగుల లేఆఫ్స్ పెరిగిపోతున్న వార్తలు తరచూ చూస్తూనే ఉన్నాం. నిజానికి ఏఐ రావడం వల్లనే ఉద్యోగాలు ఉడిపోతున్నాయనేది కేవలం అపోహ మా త్రమే.ఎందుకంటే ఏఐను సృష్టించింది మానవుడే. దానిని నియంత్రించే శక్తి కానీ, మెరుగుపరిచే సాంకేతికత కానీ మానవుడికే ఉంటుంది తప్ప ఏఐ తనంతట తానుగా అప్‌గ్రేడ్ చేసుకోలేదు. ఏఐ అప్‌గ్రేడ్ కోసం మళ్లీ మానవుడి తెలివితేటలే అవసరం అన్న విషయాన్ని గ్రహించండి. ఏఐ ఎప్పుడూ మనిషికి సేవకుడే కానీ పోటీదారుడు ఎంతమాత్రం కాదు. ఏఐను దాటడానికి పరిష్కార మార్గాలు కూడా మన చేతుల్లోనే ఉన్నాయి.నైపుణ్యాలు పెంచుకోవడం, డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్ కోర్సులతో ఏఐపై పట్టు పెంచుకోవడం చేయాలి. ఏఐ మనిషిలా ఆలోచిస్తుంది, కానీ మనిషిని మంచి సృజనాత్మకతను చేయలేదు. కళ, సాహిత్యం, సంగీతం, డిజైన్ రంగాలు ఎప్పటికీ సురక్షితమే. మానవుని భా వాలు, ఊహలు ఏఐకి ఎప్పటికీ రావు. మారుతున్న సాంకేతిక యుగంలో ఏఐ తదనంతరం కూడా కొత్త టెక్నాలజీ పుట్టుకొస్తూనే ఉంటుంది. వాటిని సృష్టించేది కూడా మానవుడే అనేది సత్యం. ఏఐ నిర్వహణ, ఏఐ ఎథిక్స్, ఏఐ భద్రత, గ్రీన్ టెక్నాలజీ, సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ రంగాలు భవిష్యత్తులో మరింత విస్తరించనున్నాయి.నిరుద్యోగాన్ని తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలి. ప్రతీ మార్పు కొత్త అవకాశం కోసమే అన్నది గుర్తుంచుకోవాలి. కొన్ని దశాబ్దాల కిందట అనేక నూతన యంత్రాలు, కంప్యూటర్ పరికరాలు వచ్చినప్పుడు కూడా కార్మికులు, ఉద్యోగులు ఇదే విధంగా భయపడ్డారు. కానీ ఎన్ని యంత్రాలు, పరికరాలు తయారైనా వాటిని ఆపరేట్ చేయాల్సింది మనుషులే. ఎందుకంటే వాటంతట అవి ఆపరేట్ చేసుకోగలిగే శక్తి ఉన్నా ఎంత మోతాదులో కావాలన్నది నిర్ణయించాల్సింది మనమే అన్న విషయం తెలుసుకోవాలి. మానవుని కోరికలు, అభిరుచులు అనంతం.వాటిని తీర్చుకోవడానికి మానవుడు ఎప్పటికప్పుడూ తన సృజనాత్మకతకు పదును పెడుతూనే ఉన్నాడు.

## 27వ విశ్వశాంతి మహాయోగ మహోత్సవ కార్యక్రమాలు,





ఎమ్మిగనూర్, నవంబర్, 8 (శ్రీ చక్ర):- శ్రీ కృష్ణ కాలచక్రం, 87వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు పట్టణంలోని వీవర్స్ కాలనీ మైదానంలో విశ్వశాంతి మహాయోగ మహోత్సవ యజ్ఞశాలలో నిర్వహిస్తున్న అతిరుద్ర హోమంలో 8వ రోజు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. 14 రోజుల పాటు జరిగే ఈ మహాయజ్ఞంలో భాగంగా గణపతి పూజ, లక్ష్మి గణపతి సుదర్శన నవగ్రహ హోమంలో పాల్గొని, పూజలు చేసి ఆ భగవంతుని శివుని ఆశీస్సులను పొందారు. ఈ వేడుకలలో నియోజకవర్గవ్యాప్తంగా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## చర్మవ్యాధి సోకిన ఆవులను పరీక్షించిన పశువైద్య సిబ్బంది



కోట నవంబర్ 8 (శ్రీ చక్ర): నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామంలో ఆవులకు వింత చర్మవ్యాధులు సోకడం కొన్ని లేగదుడలు చనిపోతుండడం దృష్ట్యా పాడి రైతుల అభ్యర్ధన మేరకు వైసీపీ యువ నాయకులు నేదురుమల్లి హరీష్ రెడ్డి పశువైద్య అధికారులకు సమస్య తీవ్రతను తెలియజేసి వెంటనే నివారణ చికిత్సలకు చర్యలు తీసుకోవాలని కోరారు.తక్షణమే స్పందించిన పశువైద్య శాఖ సిబ్బంది శిఖామణి,రాజేష్ లు శుక్రవారం,శనివారం నాడు గ్రామంలో సంచరించారు.చర్మ వ్యాధులు సోకిన పలు ఆవులు లేగ దూడలను పరీక్షించి సోకిన వ్యాదులను వాటి తీవ్రతను గుర్తించారు.వ్యాధి నివారణ మరియు చికిత్సలకు అవసరమగు మందులు టీకాలు ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఆవులకు సోకిన వ్యాధులు సీజనల్ వ్యాదులని కొన్ని ఆవులకు వాటి యజమాని పర్యవేక్షణలో చికిత్స చేయడం మందులు ఇవ్వడం జరిగిందన్నారు.చర్మ వ్యాధులు సోకిన మరికొన్ని ఆవులు లేగదుడలు రోడ్ల మీద సంచరిస్తున్నాయని వాటి యజమానులు ఇంటివద్ద కట్టడి చేసుకుంటే వాటికి అవసరమగు చికిత్స మందులు ఇచ్చి పాడి రైతులకు తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.మూగ జీవాలకు వ్యాధులు విస్తరించకుండా రైతులు ఎప్పటికప్పుడు పశువైద్య శాఖ అధికారులను,సిబ్బందిని సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే స్పందించిన యువ నాయకులు హరీష్ రెడ్డికి మరియు పశు వైద్యశాఖ సిబ్బందికి పాడిరైతులు ప్రత్యేక ధన్యవాదాలు

## విద్యానగర్ లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ వైయస్సార్సీపి కోటి సంతకాల సేకరణ...,



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ మేరిగ.మురళి కు ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు...,ప్రజాశక్తి-కోట: ప్రస్తుతం ప్రైవేట్ వైద్యశాలలో ఫీజులు ద్వారా పేద ప్రజల రక్తం తాగుతున్నారు.దీని వల్ల పేదలు పడుతున్న ఇబ్బందులు గుర్తించి ప్రభుత్వ వైద్య కళాశాలలు తెచ్చారన్నారని వైసీపీ పార్టీ ఎమ్మెల్సీ మేరీగ.మురళి అన్నారు.ఈ సందర్భంగా శనివారం కోట మండలంలోని నేదురుమల్లి సుబ్బరామిరెడ్డి కళాభవన్ఓం ఈ సందర్భంగా శనివారం కోట మండలంలోని నేదురుమల్లి సుబ్బరామిరెడ్డి కళాభవన్ లో ఎమ్మెల్సీ మేరీగా మురళి మాట్లాడుతూ ఒంటరిగా ఎదుర్కొనే ధైర్యం లేక కలుపుకొని కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేశారన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత సంక్షేమ పథకాలను తుంగలో తొక్కుతూ,ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు.నేడు జగన్మోహన్ రెడ్డి ఏ ప్రాంతానికి వెళ్లిన ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి మద్దతు తెలపడం చూస్తుంటే కూటమి ప్రభుత్వం వైఫల్యం కనిపిస్తుంది అన్నారు. ఆనాడు ప్రభుత్వములకు వచ్చిన వైయస్ జగన్మోహన్ రెడ్డి వెంటనే రెండు లక్షల యాభై వేల ఉద్యోగాలు కల్పించారన్నారు.గ్రామంలో రాజధాని లాంటి గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి,ప్రజా సంక్షేమం ఒకవైపు, అభివృద్ధి ఒకవైపు రెండు కళ్ళు లాగా వరిపాలన సాగించారన్నారు.ప్రభుత్వ కళాశాలలో ప్రైవేటువరం అయినట్లయితే పేద ప్రజల వైద్యం అందుకు ఇబ్బంది పడతారని పోరాటం చేస్తున్నారన్నారు.కోటి సంతకాల సేకరణ ద్వారా ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలన్నారు.ప్రభుత్వ వైద్యశాలలను ఏ విధంగా ప్రైవేటుపరం చేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ వైద్యశాల ద్వారా ఒక్క రూపాయి ఖర్చు కాకుండా పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించవచ్చు అన్నారు.నేడు కూటమి ప్రభుత్వంలో ప్రజల్లో భయపడి ఆందోళనకు గురవుతున్నారు అన్నారు.ఎక్కడ చూసినా తప్పుడు కేసులు బనాయిస్తున్నారు.రాష్ట్రంలో ధర్మ పరిపాలన ఇస్తారనుకుంటే రాక్షస పాలన నడుపుతున్నారని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మేరిగ.మురళి,మండల కన్వీనర్ పలగాటి.సంపత్ రెడ్డి,పరంధాం రెడ్డి,దేవా రెడ్డి నాగూర్ రెడ్డి,సిద్దవరం సొసైటీ మాజీ చైర్మన్ సన్నా రెడ్డి చెంచు రాఘవ రెడ్డి, వైయస్సార్ సిపి యువత నాయకులు చిల్లకూరు.సాయి ప్రసాద్ రెడ్డి,నరమాల.రమణయ్య,వేమారెడ్డి షఫీల్ రెడ్డి,ఎస్సీ సెల్ మండల నాయకులు పాముల సురేంద్ర,కోట మండలం మైనారిటీ సెల్ ఎస్.కె రేష్మ, పాపారెడ్డి శశి రెడ్డి,పాదర్తి రాధా కృష్ణా రెడ్డి,హనుమంత రెడ్డి,ఉలసా.కస్తూరయ్య యాదవ్, కనుపూరు జగదీష్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## కమనీయంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం





కోట నవంబర్ 8 (శ్రీ చక్ర): మండలంలోని నెల్లూరుపల్లి కొత్తపాలెం గమళ్ల పాలెం,వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మాసం మాసం శ్రీవారి కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ప్రవాస భారతీయులు రామిరెడ్డి వేంకటరామిరెడ్డి, హైమావతమ్మ, లావణ్య,మధు కిరణ్ రెడ్డి ల కుటుంబ సభ్యుల ఆర్థిక సౌజన్యంతో తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతబాబు కళ్యాణ మహోత్సవాన్ని శ్రీ వైఖానస ఆగమోక్తంగా జరిపించారు.పూజా కర్తలుగా కొమారి శివశంకర్,శిరీష దంపతులు వ్యవహరించారు. చిన్నారులు తనీషా,తన్విష ల నృత్య ప్రదర్శన,వినోద్ కుమార్ భక్తి సంకీర్తనలు,లేబూరు సాయి బృందం నాదస్వర కచేరి అలరించాయి ర్యక్రమంలో అరసి నరేష్ శర్మ,కోన సాయిబాబా,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.అశేషంగా విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు,కళ్యాణ తలంబ్రాలను పంచిపెట్టారు.

## ఎమ్మెల్యే చేతులు మీదుగా ఉచిత వేరు శెనగ విత్తనాలు పంపిణీ




పిచ్చాటూరు,నవంబరు 08(శ్రీచక్ర):ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతులు మీదుగా ఉచిత వేరు శెనగ విత్తనాలు పంపిణీ చేశారు.శనివారం ఉదయం పిచ్చాటూరు మండలంలోని సిద్దిరాజు కండ్రిగ కు ఎమ్మెల్యే చేరుకొని రైతులకు కేంద్ర ప్రభుత్వం అందించే వేరు శెనగ విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆదిమూలం ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, ప్రకృతి వ్యవసాయ నిపుణులు డాక్టర్ గంగాధరం, మాజీ సర్పంచ్ జ్యోతి రాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# పతాకస్థాయికి చేరిన ప్రచారం




హైదరాబాద్, నవంబర్ 8 (న్యూస్ పల్స్)జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం ఆదివారంతో ముగియనుంది. దీంతో మూడు జాతీయ పార్టీలు ప్రతి ఒక్క ఓటర్‌ను కలిసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే వారి మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ప్రెస్‌మీట్ పెట్టి ప్రతిపక్షాల విమర్శలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కచ్చితంగా ప్రతి ఎన్నిక కూడా తమకు పరీక్షేనని చెప్పుకొచ్చారు. గెలిస్తే అందుకు సహకరించిన అంశాలు, ఓడిపోతే అందుకు కారణాలను విశ్లేషించుకుంటామని చెప్పుకొచ్చారు. ప్రతిపక్షాలు చేసే ప్రతి సవాల్‌ను స్వీకరించే తీరిక తమకు లేదని వివరించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో తాము గెలుస్తున్నామని బీజేపీకి కనీసం డిపాజిట్ కూడా రాదని కుండబద్దలు కొట్టారు. దీనికి కౌంటర్‌గా ప్రతిపక్షాలు మాత్రం రేవంత్ రెడ్డి హ్యాండ్సప్ అనేశారని విమర్శలు చేస్తున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మృతితో వచ్చిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక హీట్ పీక్స్‌కు చేరింది. రెండు రోజుల్లో ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు పార్టీలు బస్తీ బాటపట్టాయి. ఇన్ని రోజులు గ్రౌండ్‌లో దిగి ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి శుక్రవారం ప్రెస్‌మీట్ పెట్టి ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే వాటిని అడ్డుకోవడానికి కిషన్ రెడ్డి, కేటీఆర్ కష్టపడుతున్నారని ఆరోపించారు. ముఖ్యంగా హైదరాబాద్ విషయంలో వారిద్దరు బ్యాడ్ బ్రదర్స్ అంటూ ధ్వజమెత్తారు. వారిద్దరు మూలంగా చాలా కార్యక్రమాలు ఆగిపోయాయని, చివరకు కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి కేసు, ఈ ఫార్ములా కేసు ముందుకు సాగడం లేదని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పని చేస్తున్నాయని నిత్యం తమ పనులకు కాలు అడ్డం పెట్టడమేవాళ్ల పని అన్నారు.

### కేసీఆర్‌కు కిషన్ రెడ్డి గురుదక్షణ : రేవంత్

గతంలో కాంగ్రెస్ చేసిన పనలు?, రెండేళ్లుగా తాము చేసిన పనులు, పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ చేసిన పనులను బేరీజు వేసుకొని ప్రజలు ఓటు వేయాలని పిలుపునిచ్చారు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం మొదలు పెట్టిన పనులను కేసీఆర్ మొదలు పెట్టారే తప్ప హైదరాబాద్‌కు కొత్తగా చేసిందేమీ లేదని అన్నారు. మెట్రో నిర్మాణ విషయంలో ఎల్అండ్ టీ వద్ద కమీషన్లు కొట్టేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. దాన్ని పూర్తిగా నష్టాల్లోకి తీసుకెళ్లారని అన్నారు. ఇప్పుడు దాన్ని విస్తరించడానికి కేంద్రం మోకాలు అడ్డుతోందని విమర్శించారు. వారి ఊహించని విధంగా ప్రభుత్వమే మెట్రోను కొనుగోలు చేసే సరికి వారికి ఏం చేయాలో అర్థం కావడం లేదని అన్నారు. తమ కమీషన్లు వచ్చే పనులు మాత్రం చేశారని వాటిపై విచారణకు ఆదేశిస్తే కేంద్రంలో కిషన్ రెడ్డి చక్రం తిప్పుతూ కేసులకు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌కు కిషన్ రెడ్డి గురుదక్షణ చెల్లించుకుంటున్నారని ఫైర్ అయ్యారు.

## నవంబర్ 10 వ తేదీ ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం

**అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**



కర్నూలు , నవంబర్ 8 (శ్రీచక్ర): ఈ నెల నవంబర్ 10 వ తేదీ న సోమవారం ఉదయం 10 గంటలకు కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు http://meekosam.ap.gov.in/ని మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

## చకచకా రహదారుల విస్తరణ పనులు

**కిడ్స్ వరల్డ్ నుండి రహదారి విస్తరణకు 25 ఆస్తిదారులు అంగీకారం**

**అందరూ స్వచ్ఛందంగా నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలి**

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



కర్నూలు, నవంబర్ 8 (శ్రీచక్ర): నగరాభివృద్ధిలో భాగంగా ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రహదారుల విస్తరణ పనులను వేగవంతం చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దశాబ్దాలుగా నోచుకోని రహదారి విస్తరణలను ప్రణాళికాబద్ధంగా కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. బళ్లారి చౌరస్తా వద్ద ట్రాఫిక్ నియంత్రణ కోసం ఆంజనేయస్వామి ఆలయం వెనుక బైపాస్ రహదారి నిర్మాణం పూర్తయిందని, గడియారం ఆసుపత్రి, బండిమెట్ట ప్రాంతాల్లో ఆక్రమణలను తొలగించడం జరిగిందని తెలిపారు. అంబేద్కర్ సర్కిల్ నుండి పెద్ద మార్కెట్ వరకు విస్తరణ ప్రక్రియ త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు.నందికొట్కూరు రోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని, తాజాగా మెడికల్ కాలేజీ మలుపు వద్ద విస్తరణకు మార్గం సుగమం అయిందన్నారు. స్వచ్ఛందంగా మసీదు కమిటీ వారు దుకాణాలను తొలగించుకోవడం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో నగరాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరిం చా లని ఆయన పిలుపునిచ్చారు. కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణకు ఆస్తి కోల్పోయే బాధితులతో మంత్రి టీజీ భరత్ సమావేశం నిర్వహించగా, ఇప్పటివరకు 25 మంది పత్రాలు బాధితులు సమర్పించి అంగీకారం తెలపడం అభినందనీయమని కమిషనర్ అన్నారు. మిగిలిన ఆస్తిదారులు కూడా త్వరితగతిన పట్టణ ప్రణాళిక అధికారులకు పత్రాలు అందించి నగరాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కమిషనర్ కోరారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

కర్నూలు, నవంబర్ 8 (శ్రీచక్ర): ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా శనివారంజిల్లావ్యాప్తంగాఉన్నఆయాపోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనలపై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.



# మనుషులంతా ఒక్కటే అని చాటిన భక్త కనకదాసు

**తన కీర్తనల ద్వారా భక్తి తత్వాన్ని, సామాజిక సమానత్వాన్ని బోధించిన గొప్ప తత్వ వేత్త శ్రీ భక్త కనకదాసు జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్**





కర్నూలు , నవంబర్ 8 (శ్రీచక్ర): మనుషులలో వివిధ కులాలు ఉన్నప్పటికీ మనుషులంతా ఒకటే అని చాటిన వ్యక్తి శ్రీ భక్త కనకదాసు అని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ పేర్కొన్నారు. శనివారం ఉదయం శ్రీ భక్త కనకదాసు జయంతోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భక్త కనక దాసు మంచి గాయకుడు అని 16వ శతాబ్దంలోనే భక్త కనకదాసు సమతా వాదిగా గుర్తింపబడ్డారని వారు పాడిన , రచించిన గేయాలను అందరూ స్వాగతించారన్నారు..తన కీర్తనల ద్వారా భక్తి తత్వాన్ని, సామాజిక సమానత్వాన్ని బోధించిన గొప్ప తత్వ వేత్త శ్రీ భక్త కనకదాసు అన్నారు. ఆ కాలంలో చిన్న కులాల వారిని చిన్నచూపు చూసేవారని, దానిని అధిగమించి ఆయన అందరి మన్నలను తన భక్తి గీతాల ద్వారా సాధించారని, భక్తితో భగవంతుని దర్శనం సాధించిన వ్యక్తి అని, కులాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అనే దానికి కట్టుబడి అందరి మన్ననలు పొందారన్నారు. అతనిని ఆదర్శంగా తీసుకొని అందరూ అభివృద్ధిలోకి రావాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. సమాజం లో ఎలా నడుచుకోవాలి, సమస్యలపట్ల ఎలా స్పందించాలి, భక్తి తత్వం తదితర అంశాలన్నీ ఆయన ద్వారా నేర్చుకోవలసిన అంశాలని జాయింట్ కలెక్టర్ వివరించారు. బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈరోజు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నామని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, వాటన్నిటిని బీసీ సామాజిక వర్గం వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.. శ్రీ భక్త కనకదాస 16వ శతాబ్దంలో మహోన్నత వ్యక్తిగా కీర్తింపబడ్డారని తెలుపుతూ ఆయన జీవన కాలంలో జరిగిన సంఘటనలను, కృష్ణ తత్వములను వివరించారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ మల్లికార్జున, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్ , కురువ సంఘం డైరెక్టర్ శ్రీనివాసులు , గొర్ల సంఘం చైర్మన్ శ్రీనివాసులు, గొర్ల సొసైటీ డైరెక్టర్ మద్దిలేటి, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్బయ్య , కురువ సంఘం డైరెక్టర్ వెంకట రాముడు, జిల్లా కురువ సంఘం అధ్యక్షులు రంగస్వామి , మహిళా అధ్యక్షులు లీలమ్మ , పత్తికొండ శ్రీనివాసులు , శివ నారాయణ రవికుమార్ , ధనుంజయుడు , రామచంద్రుడు , దుర్గన్న , మహేంద్ర తదితరులు పాల్గొన్నారు..

## పట్టణంలోని ఉర్దూ పాఠశాలలో విద్యార్థులకు ఉర్దూ పాఠ్య పుస్తకాలు పంపిణీ






ఎమ్మిగనూరు,నవంబర్, 8 (శ్రీ చక్ర):-పట్టణంలోని ఉర్దూ పాఠశాలలో చదువుతున్న స్కూల్ విద్యార్థులకు ఉర్దూ పాఠ్య పుస్తకాలను ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగి ఉన్నత పదవులను పొందాలని ఆశించారు.మైనార్టీ విద్యార్థుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువులను అధిగమించి ఆటల పోటీల్లో కూడా విద్యార్థుల తమ ప్రతిభను చాటాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ కోటప్ప, ఉపాధ్యాయులు రోహిణి కుమారి, నిసార్ అహ్మద్, అంబయ్య, నాగరాజు, అబ్దుల్ కలాం, అబ్దుల్లాజీ, చాంద్ భాషా, జహీరా మోబినా, పట్టణ టీడీపీ నాయకులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూలు విద్యార్థులు పోటీతత్వం అలవరచుకోవాలి

**అసిస్టెంట్ కమిషనర్ గోవింద నాయక్**

కర్నూలు, నవంబర్ 8 (శ్రీచక్ర): ఓపెన్ స్కూలు విద్యార్థులు పోటీతత్వం అలవరచుకుని విజేతలుగా నిలవాలని ఓపెన్ స్కూలు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ గోవింద నాయక్ అన్నారు. శనివారం స్థానిక మేఘన ఓపెన్ స్కూలులో ఇవాళ నిర్వహించిన విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపెన్ స్కూలులో విద్యనభ్యసించిన విద్యార్థుల్లో చాలామందికి కొన్ని అపోహలు ఉన్నాయని, వీటిని తొలగించాల్సిన బాధ్యత ఓపెన్ స్కూలు యాజమాన్యాలపై ఉందని చెప్పారు. రెగ్యులర్ విద్యార్థులతో పోల్చుకుంటూ ఓపెన్ స్కూలు విద్యార్థులు తమను తాము తక్కువ చేసుకుంటూ ఉంటారని ఆయన చెప్పారు. విద్యను అభ్యసించడంలో రెగ్యులర్, ఓపెన్ అనే తేడా విద్యారంగంలో లేదని గోవింద నాయక్ అన్నారు. ఓపెన్ స్కూలులో చదివిన కొన్ని వేల మంది విద్యార్థులు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డియస్సీలో ఎంపికై టీచర్ ఉద్యోగాలు పొందారని ఆయన చెప్పారు. మేఘన ఓపెన్ స్కూలు కరెస్పాండెంట్ విజయ రాఘవేంద్ర మాట్లాడుతూ తమ స్కూలులో చదివిన విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతం అధికంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా స్కూలు యాజమాన్యం గోవింద నాయక్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూలు నిర్వాహకులు రహిమాన్, రియాజున్, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్కూల్ గేమ్స్కు టంగుటూరు ప్రకాశం మునిసిపల్ స్కూల్ విద్యార్థులు

కర్నూలు స్పోర్ట్స్, నవంబర్ 8 (శ్రీచక్ర) : కర్నూలు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి నెట్ బాల్, గట్కా, టాంగాట మార్షల్ గేమ్, సాఫ్ట్ టెన్నిస్, హాకీ పోటీల్లో శ్రీ టంగుటూరి ప్రకాశం మెమోరియల్ మునిసిపల్ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు అండర్-14, అండర్-17 విభాగాల్లో ఎంపికయ్యారు. ఈ సందర్బంగా శనివారం స్థానిక పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాజా హుస్సేన్ అభినందించి మాట్లాడారు. తమ పాఠశాలకు చెందిన కె. సుప్రియ, ఎల్. సుఫియాన్, తులసి, సి. వీరేష్, టి. భరత్, షమి నవాజ్, సి.శేఖర్, ఆయేషా సిద్ధిఖా, బి. విజయ లక్ష్మి, తేజశ్విని, అభిషేక్, పి. కీర్తన, డి. చిన్నారి ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లాకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ కె. సుబ్రమణ్యం, ఉపాధ్యాయులు ఆర్. సునీల్ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆరోగ్యవంతమైన జీవన విధానం హిందుత్వం

**గోపూజతో ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.**






ఓర్వకల్, నవంబర్ 8 (శ్రీచక్ర): ఆరోగ్య వంతమైన జీవన విధానం హిందుత్వమని, దేశానికి, సమాజ ానికి హిందూ జీవన విధానం శ్రీరామ రక్ష అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండలం, బ్రాహ్మణపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు కార్యక్రమాల ముగింపు సందర్బంగా గోపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు కె. శ్రీనివాసులు, గ్రామ పెద్దలు దుగ్గపూడి నాగిరెడ్డి, రాజశేఖర్ చౌదరి, ధర్మప్రచారమండలి సభ్యులు ఆరవీటి రమేశ్ శెట్టి, భజన మండలి అధ్యక్షులు శివశంకర్ రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధాలు, మోసాలు, విఫల పాలనకు నిదర్శనం జగన్ రెడ్డి – సోమిశెట్టి

కర్నూలు -కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం జరి గిందని, దేశంలో ఎక్కడాలేని విధంగా రూ. 4 వేల పెన్షన్, చదువుకునే పిల్లలందరికీ తల్లికి వందనం, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు పథకాలను అమలు చేశామని, కూటమి ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఇది చూసి ఓర్వలేక 16 నెలలు జైలు జీవితం గడిపిన ఆర్థిక నేరస్థుడు జగన్ రెడ్డి మరియు వారి పార్టీ' నాయ కులు కూటమి ప్రభుత్వానికి వస్తున్న ఆధరణ చూసి ఓర్వలేక ప్రజల్లో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకత తీసుకురావడానికి ఎన్నెన్నో ప్రయత్నాలు చేస్తున్నారని, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుడా చైర్మ న్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు వారి నివాసం నుండి పత్రికల వారితో మాట్లాడారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రానికి మంచి చేయడానికంటే అబద్ధాల ప్రచారమే ముఖ్య మని భావించే జగన్ రెడ్డికి చంద్రబాబు, నారా లోకేష్ గార్ల గురించే మాట్లాడే అర్హత లేదని, ప్రజలకు చేసిన మోసాలు, తప్పిన మాటలు, వాగ్ధానాలన్నింటినీ మర్చిపోయి ఇప్పుడు నీతిమంతుడిగా నటించడం జగన్ స్వభావమని అన్నారు. మొంథా తుఫాను ప్రభావం రాష్ట్రంపై అధికంగా ఉన్న సమయంలో గౌ,, శ్రీ నారా చంద్రబాబునాయుడు, గౌ,,ే ఉంటూ రియల్ టైం గవర్నెన్స్ అధి కారులు, వాతావరణ శాఖ అధికారులు, వివిధ విభాగాల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలను ఎప్ప టికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రాణ నష్టం కలుగకుండా ఆస్తి నష్టం జరుగకుండా చూడటంలో సఫలమయ్యా రని అన్నారు. తుఫానుపై ప్రభుత్వ సన్నద్ధత ఎలా ఉందనే అంశంపై సేకరించిన ప్రజాభిప్రాయంలో 83 శాతం సంతృప్తి వ్యక్తం చేయడాన్ని ఈ సంధర్భంగా గుర్తు చేశారు.ఐసీసీ మహిళల వన్డే ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ను మంత్రివర్యులు గౌ,, శ్రీ నారా లోకేష్ వైసిపి నాయకులు తప్పు పట్టారంటే వారు ఓటమి చెందిన తర్వాత వారి మానసికస్థితి ఎలా ఉందో అర్థమవుతుందని అన్నారు. రాష్ట్రాభివద్ధి కోసం చంద్రబాబునా యుడు గారు లోకేష్ గారు రాత్రింబవళ్ళు శ్రమిస్తూ పెట్టుబడులు తెచ్చేందుకు విదేశీ పర్యటనలు చేస్తుంటే ఆ దిశగా ఒక్కఅడుగు కూడా వేయని జగన్ పిచ్చి పిచ్చి ఆరోపణలు చేయడం సముచితం కాదని అన్నారు.

## బిజ్జాల వారి వివహమహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



మార్కాపురం నవంబర్ 8 శ్రీ చక్రమార్కాపురం గిద్దలూరు నియోజకవర్గం కంభం పట్టణంలోని చైతన్య స్కూల్ క్యాంపస్ నందు బిజ్జాల కిషోర్,పద్మావతి కుమారుడు వివహమహోత్సవానికి హాజరుఅయి నూతనవధూవరులు అయిన సాయి ప్రణీత్,పూర్ణ శ్రీ గను ఆశీర్వదించిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా 'స్వదేశీ' మన జీవన విధానంగా మారాలి

### బీజేపీ రాష్ట్ర నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పిలుపు




మార్కాపురం నవంబర్ 8 శ్రీ చక్రమార్కాపురం ఇంటింటా స్వదేశీ జీవన విధానంగా మారాలి అని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పిలునిచ్చారు. బీజేపీ ఆంధ్రప్రదేశ్ స్వదేశీ విధానాన్ని విస్తృతంగా ప్రజల్లోకితీసుకెళుతున్నసందర్భంగా.. ఏలూరి మాట్లాడుతూ, ప్రధాని శ్రీ. నరేంద్ర మోదీ దేశ ప్రజలలో స్వదేశీ భావనను నాటేందుకు తీసుకొచ్చిన "ఇంటింటా స్వదేశీ ప్రతి హృదయంలో స్వదేశీ" నినాదం ప్రతి భారతీయుడి జీవితంలో ఒక నిత్య సాధనగా మారాలని కోరారు. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలంటే స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సాహించడం తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. విదేశీ వస్తువులపై ఆధారపడటాన్ని తగ్గించి, మన దేశీయ పరిశ్రమలు ఉత్పత్తి చేస్తున్న వస్తువులను వినియోగించడం ద్వారా భారతీయులకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు కలుగుతాయని చెప్పారు. స్వదేశీ వస్తువుల వినియోగం వల్ల చిన్నతరహా, మధ్య తరహా పరిశ్రమలు బలపడతాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవం అవుతుందని తెలిపారు. దేశీయ వ్యవసాయం, హస్తకళలు, సూక్ష్మ పరిశ్రమలు, సహకార సంస్థలు మరింత అభివృద్ధి చెందడానికి ఇది దోహదం చేస్తుందని డాక్టర్ ఏలూరితెలిపారు. మన దేశ సంపద, మన చేతుల్లోనే ఉందన్న ఆయన.. మనం మన ఉత్పత్తులను వాడితేనే రైతు బాగుపడతాడు, కార్మికుడు సుఖంగా జీవిస్తాడు, దేశం వికసిత్ భారత్దిశగాముందుకుసాగుతుంది అని అన్నారు. కాగా ప్రధాని మోదీ ప్రారంభించిన ఆత్మనిర్భర్ భారత్ ఉద్యమం దేశ స్వాభిమానానికి ప్రతీకగా నిలుస్తోందని, స్వదేశీ భావన దానికి మూలస్తంభమని ఆయన తెలిపారు. ప్రతి పౌరుడూ దేశ అభివృద్ధిలో తన వంతు బాధ్యతగా స్వదేశీ ఉత్పత్తులను వినియోగించాలని.పిలుపు నిచ్చారు స్వదేశీ ఆలోచన ఒక ఆర్థిక సంస్కరణ మాత్రమే కాకుండా.. అది దేశభక్తి యొక్క ప్రతిబింబమని ఆయన స్పష్టం చేశారు. స్వదేశీ అంటే కేవలం వస్తువులు కాదు, అది మన ఆత్మ గౌరవానికి ప్రతీక. ప్రతి ఇంట్లో స్వదేశీ స్ఫూర్తి వెలుగొందితేనే 'వికసిత భారత్' లక్ష్యం సాధ్యం అవుతుంది అని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు.

## కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వం కళ్లు తెరిపిద్దాం



మార్కాపురం నవంబర్ 8 శ్రీ చక్రమార్కాపురంవై.ఎస్.ఆర్.సీ.పీఅధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి గపిలుపు తో మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్, గిద్దలూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు× ఆదేశాలతో మరియు రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ×చైర్మన్ డాక్టర్ మీర్జాషంషీర్అలీబేగ్సూచనలమేరకు,ఈరోజుమార్కాపురం పట్టణంలోని గొర్లగడ్డ 8వ వార్డు లో, వార్డ్ ఇంచార్జ్ గొల్లమారి శ్రీను (బొబ్బిలి),× వార్డ్ అధ్యక్షుడు మొహసీన్ ఖాన్×, వార్డ్ పరిధి లోని ముఖ్య నేతలతో లిసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కోటి సంతకాల కార్యక్రమంతో ×కూటమి ప్రభుత్వం కళ్లు తెరిచి పి.పి.పి విధానాన్ని రద్దు చేసే వరుకు మేము సైతం అంటు కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో పాల్గొన్న ప్రజలు.×ఈ కార్యక్రమంలో వార్డ్ జనరల్ సెక్రటరీ చీమలమర్రి ముసలారెడ్డి, నియేజకవర్గ ఆర్టీఐ అనుబంధ విభాగం అధ్యక్షుడు ఆసిఫ్ ఖాన్, సెక్రటరీ నాగమోహన్, మెంబెర్ గౌస్ బేగ్, షేక్ రఫీ, న్యాయవాది రమేష్, సోషల్ మీడియా టౌన్ ఉప అధ్యక్షుడు అయూబ్, వై.యస్.ఆర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## మహబూబ్ వలి ని దుష్యాల్వాతో సన్మానించిన జై జవాన్ యూనియన్ సభ్యులు





మార్కాపురం నవంబర్ 8 శ్రీ చక్రమార్కాపురం పట్టణంలో జై జవాన్ మాజీ సైనికుల సంక్షేమ సంఘ భవనంలో ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సర్వీస్ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మరియు యోగ్దానం సహరా సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ షేక్ మహబూబ్ వలి ని ఘనంగా సన్మానించడం జరిగినది. జై జవాన్ యూనియన్ అధ్యక్షులు హరి నారాయణ రెడజై జవాన్యూనియన్ఉపాధ్యక్షులు రామకృష్ణ , జై జవాన్ యూనియన్ సెక్రటరీ శేష సాయి మరియుజై జవాన్ యూనియన్ హౌసింగ్ బోర్డ్ అధ్యక్షులు చిన్నయ్య గారు డాక్టర్ షేక్ మహబూబ్ వలి కి దృశ్యాలువ, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. షేక్ మహబూబ్ సుభాని మరియు మద్దికుంట్ల కాశయ్య జై జవాన్ యూనియన్ యొక్క మూమెంటోను ప్రధానం చేశారు. యూనియన్ అధ్యక్షులు మరియు సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి వ్యక్తి మా యూనియన్ లో ఉండటం మాకు గర్వకారణం గా పేర్కొన్నారు. యూనియన్ సభ్యులు డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారిని యూనియన్ సభ్యులు అందరూ సర్వసమ్మతిగా జై జవాన్ యూనియన్ కమిటీలో సభ్యుడిగా ఎన్నుకోవడం జరిగినది. డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ యూనియన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## 10 కేజీల గంజాయి పట్టివేత:ఒక వ్యక్తి అరస్టు

గొలుకొండ, నవంబరు 08(శ్రీ చక్ర):నర్సీపట్నం డిఎస్పి పి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ పర్యవేక్షణలో, గొలుగొండ ఎస్సై రామారావు ఖచ్చితమైన సమాచారంపై శనివారం చర్యలు చేపట్టారు.గొలుగొండ మండలం, చిన్నయ్యపాలెం గ్రామం చివర కేడీపేట వైపు నుండి ఒక నంబరు లేని బైక్పై వస్తున్న వ్యక్తిని పోలీసులు మాటువేసి పట్టుకున్నారు. ఆ వ్యక్తి వద్ద 10 కేజీల గంజాయి, ఒక హోండా షైన్ బైక్ మరియు ఒక వివో మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన వ్యక్తి పేరు ఆకాశ్ బౌరావ్ గోరే (వయసు 26 సంవత్సరాలు), సోలాపూర్ జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రానికి చెందినవాడు. ఇతను అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని గంజాయి ప్రాంతాల నుండి తక్కువ ధరకే గంజాయిని కొనుగోలు చేసి, సోలాపూర్ ప్రాంతంలో ప్యాకెట్లు రూపంలో ఎక్కువ ధరకు విక్రయించేవాడు.శనివారం అతనిని అరెస్ట్ చేసి రిమాండ్కు పంపడం జరిగింది.పోలీసులు హెచ్చరికగా తెలిపారు: ఎవరైనా గంజాయిని కొనుగోలు చేసినా, విక్రయించినా లేదా రవాణా చేసినా ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయి. అంతేకాకుండా, అటువంటి వ్యక్తులపై పీడీ చట్టం (పీడీ యాక్ట్) కూడా అవలం చేయబడుతుందని హెచ్చరించారు.



# ఆపరేషన్ కగార్ తరహాలోనే ఎర్ర చందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం

<u>కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరుని రక్త గాయం నుంచి పుట్టిన వృక్ష సంపదను కాపాడుకుందాం</u>

<u>ఎర్ర చందనం స్మగ్లింగ్ లో నలుగురు కింగ్ పిన్స్ ను గుర్తించాం</u>

<u>స్మగ్లర్ల ఆస్తుల స్వాధీనం చేసుకుంటాం</u>

<u>వైసీపీ హయాంలో వేల కోట్ల సంపద తరలిపోయింది</u>

<u>దేశంలో ఎక్కడ ఎర్రచందనం పట్టుబడినా ఆంధ్రప్రదేశ్ కు ఆ వన సంపద చెందేలా కృషి చేశాం</u>

<u>ప్రజా సంక్షేమం ప్రకృతి సంపద రక్షణ కూటమి ప్రభుత్వ ధ్యేయం</u>

<u>తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్</u>

తిరుపతి,నవంబరు 08(శ్రీచక్ర):'ఎర్రచందనం అనేది శేషాచలం అడవుల్లో తప్ప ప్రపంచంలోనే ఎక్కడా దొరకని అపురూపమైన అటవీ సంపద. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామికి గాయం అయినప్పుడు ఆయన రక్తంతో ఉద్భవించిన వృక్షంగా ఎర్రచందనాన్ని పురాణాలు చెబుతాయి. అందుకే ఈ అపురూప సంపద శేషాచలంలో తప్ప మరెక్కడా ఇంత నాణ్యతతో ఉండదు. ఇది హిందువుల మనోభావాలతో, వారి నమ్మకాలతో ముడిపడి ఉన్న గొప్ప వృక్ష సంపద. దీన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి' అని ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ పర్యావరణ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు కోరారు. ఎర్ర చందనం అక్రమంగా రవాణా చేసే వారంతా దీన్ని ఆపకపోతే సంవత్సరంలోగా ప్రత్యేకమైన ఆపరేషన్ ద్వారా ఎర్రచందనం అక్రమ వ్యాపారం చేసే ప్రతి ఒక్కరినీ ఏరివేస్తామని హెచ్చరించారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధం, ముందున్న అవకాశాలు, అవరోధాలు చర్చించేందుకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఐదు జిల్లాల ఎస్పీలు, రెడ్ శాండర్స్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు, అటవీ అధికారులతో శనివారం తిరుపతి కలెక్టరేట్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. సుదీర్ఘంగా సాగిన సమావేశం తర్వాత శ్రీ పవన్ కళ్యాణ్ గారు విలేకరులతో మాట్లాడుతూ.. "సిద్ధాంతపరమైన భావజాలం ఉన్న వామపక్ష వాద తీవ్రవాదాన్ని దేశ శ్రేయస్సు దృష్ట్యా "ఆపరేషన్ కగార్" పేరుతో కేంద్ర ప్రభుత్వం తుడిచిపెట్టేయాలని భావిస్తోంది. మేం కూడా ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధాన్ని అంతే ప్రతిష్టాత్మకంగా తీసుకుంటాం. ఎర్రచందనం అక్రమ రవాణా చేసేవారు ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలి. వారు స్వచ్ఛందంగా ఈ అక్రమ రవాణాను మానుకుంటే మంచిది. అలా కాకుంటే మేం కూడా కగార్ తరహా ప్రత్యేక ఆపరేషన్ ద్వారా వచ్చే ఏడాది కాలంలోనే ఎర్రచందనం స్మగ్లర్లు లేకుండా చేస్తాం. ఇది మా హెచ్చరిక. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమంపై ఎంతగా దృష్టిపెడుతుందో, ప్రకృతి సంపదను రక్షించడంలో కూడా అంతే ప్రాధాన్యాన్ని తీసుకుంటుంది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు గారి మార్గదర్శకంలో మేం దానికి కట్టుబడి ఉన్నాం. కేంద్రం సహకారంతో మన సంపద మనకు వస్తోందినేను కుంకి ఏనుగుల నిమిత్తం కర్ణాటక వెళ్ళినప్పుడు అక్కడ అటవీ అధికారులు నాకు కృతజ్ఞతలు చెప్పారు. ఎందుకు అని ఆరా తీస్తే.. ఆంధ్రప్రదేశ్ లో నరికి అక్రమంగా తరలించిన ఎర్రచందనం దుంగలను కర్ణాటక అటవీ అధికారులు పట్టుకొని అక్కడే



వేలం వేసి, రూ. 140 కోట్లు ప్రభుత్వ ఖజానాకు జమ చేసినట్లు చెప్పారు. ఇది నాకు ఆశ్చర్యం అనిపించింది. నేను అటవీ శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత నేపాల్ లో ఉన్న వేలకోట్ల రూపాయల విలువైన ఎర్రచందనం దుంగలను దేశ ఒప్పంద సహకారంతో వెనక్కు తీసుకురాగలిగాం. అలాంటిది రాష్ట్రాల మధ్య ఒప్పందం లేకపోవడంతో ఆంధ్రప్రదేశ్ కు చెందిన సంపదను ఇతర రాష్ట్రాల అధికారులు పట్టు కొని అక్కడే వేలం వేసుకుంటు న్నారు. దీనిపై నేను కేంద్ర అటవీ శాఖ మంత్రి శ్రీ భూపేంద్ర యాదవ్ గారితో మాట్లాడి, శేషాచలం నుంచి అక్రమంగా రవాణా అవుతున్న ఎర్రచందనం దేశంలో ఏ రాష్ట్రంలో దొరికిన తిరిగి ఆంధ్రప్రదేశ్ కే దక్కేలా ప్రత్యేకమైన ఆదేశాలు జారీ అయ్యేలా చేశాను. దీంతో ఇటీవల గుజరాత్, ఢిల్లీ హర్యానా, తమిళ నాడు వంటి రాష్ట్రాల్లో దొరికిన సుమారు రూ. 20 నుంచి రూ. 25 కోట్ల విలువ చేసే ఎర్రచందనం తిరిగి రాష్ట్రానికి తీసుకుని వచ్చాం. కేంద్రం సహకారంతో మన రాష్ట్ర సంపద మళ్ళీ మనకు వచ్చినట్లయింది. దీనిపై కర్ణాటక ముఖ్య మంత్రి శ్రీ సిద్ధరామయ్య గారితో కూడా ప్రత్యేకంగా మాట్లాడాను.




రాష్ట్రాల మధ్య సమన్వయం అవసరం అని కోరాను. నలుగురు కింగ్ పిన్స్ ను గుర్తించాంఎర్రచందనం అక్రమ రవాణాలో ఆరితేరిన నలుగురు కింగ్ పిన్స్ ను ప్రత్యేకంగా గుర్తించాం. వారిని ప్రత్యేక వ్యూహంతో పట్టుకుంటాం. కడపలో కొన్ని ప్రాంతాల్లో ఎర్రచందనం అక్రమ రవాణా అధికంగా జరుగుతోంది. ఇతర రాష్ట్రాల నుంచి కొందరు ప్రత్యేకంగా ఎర్రచందనం నరకడానికి వస్తున్నారు. వారికి ఉపాధి లేకపోతే స్థానికంగా ఉండే అధికారులను కలవాలి. దీనికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాం. ఉపాధి కోసం శేషాచలంలోని విలువైన ఎర్రచందనం చెట్లను నరికితే సహించేది లేదు. ఆపరేషన్ కగార్ తరహాలోనే... ఎర్రచందనం చెట్లు నరికే అక్రమ రవాణా దారులపై కూడా ప్రత్యేక ఆపరేషన్ మొదలుపెడతాం. ఎవరైనా చెట్టు నరకాలి అంటే భయపడే పరిస్థితులు తీసుకువస్తాం. ప్రత్యేక చట్టంతో ఎర్రచందనం స్మగ్లర్లు ఆస్తులను స్వాధీనం చేసుకుంటాం. కచ్చితంగా ఉక్కుపాదం మోపుతాం. ఇది అక్రమంగా చొరబాటయ్యే రెడ్ స్మగ్లర్లందరికీ హెచ్చరిక. ఓ పెద్ద అడవినే కొట్టేసారుఎర్రచందనం అక్రమ రవాణా విషయంలో 2014 నుంచి 2019 వరకు ఓ విధానం ఉంటే, 2019-24 మధ్య దారుణమైన విధానంతో ఎర్రచందనాన్ని ఖాళీ చేశారు. అటవీ శాఖ ప్రత్యేక గోదాములో 2 లక్షల 60 వేల దుంగలు ఉన్నట్లు అధికారులు చెప్పారు. రెండు దుంగలు కలిపి ఒక చెట్టుగా అనుకున్నా 1లక్ష 30వేల చెట్లను నరికి వేసినట్లు అర్థమవుతుంది. సుమారు రూ. 5 వేల కోట్ల విలువైన సంపద ఉంది. ఇది కేవలం పట్టుబడిన సరుకు మాత్రమే. 2019-24 మధ్యలో పట్టుబడకుండా తరలిపోయిన సంపద రూ. 10 వేల కోట్ల వరకు ఉండవచ్చు. దీని కట్టడికి ప్రత్యేక వ్యూహంతో ముందుకు వెళ్తాము. ఒక్క దుంగ కూడా రాష్ట్రం దాటి బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటాం. ఈ ప్రత్యేక సమీక్షలో కూడా ఐదు జిల్లాల ఎస్పీలు, ప్రత్యేక టాస్క్ ఫోర్స్, అటవీ అధికారులకు నేను చెప్పింది ఒక్కటే.. ఇకనుంచి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధం మీద దృష్టి పెట్టాలి. ఇది హిందువుల మనోభావాలకు, సెంటిమెంట్ కు సంబంధించిన విషయం. చెట్టు నరకక ముందే వన సంపదను కాపాడుకుని నేరాలను నిరోధించాలి. ఎర్రచందనం అక్రమ రవాణా వల్ల తలెత్తే శాంతి భద్రతల సమస్యలను పరిష్కరించాలి అని కోరాను. దీన్ని పకడ్బందీగా అమలు చేస్తాం" అన్నారు. ఈ సమావేశంలో అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, పీసీసీఎఫ్ చలపతిరావు, తిరుమల అటవీ రేంజ్ చీఫ్ కన్జర్వేటర్ సెల్వం, డి.ఎఫ్.ఒ. రవిశంకర్ శర్మ, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బారాయుడు,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రియాజ్ ది లాకప్ డెత్

నిజామాబాద్, నవంబర్ 8 తెలంగాణలో సంచలనం సృష్టించిన రియాజ్ ఎన్కౌంటర్ కేసు మరో మలుపు తిరిగింది. ఇది కచ్చితంగా ఫేక్ ఎన్కౌంటర్ అని రియాజ్ ఫ్యామిలీ ఆరోపిస్తోంది. ఆయన్ని కాల్చేసి తర్వాత ఎన్కౌంటర్గా కట్టుకథలు అల్లుతున్నారని విమర్శిస్తున్నారు. ప్రమోద్ను కూడా హత్య చేసింది రియాజ్ కాదని అనుమానం వ్యక్తం చేశారు. కానిస్టేబుల్ ప్రమోద్ హత్యపై లోతుగా విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. కానిస్టేబుల్ ప్రమోద్ను నిజంగా హత్య చేసిన వాడిని అరెస్ట్ చేసి.. ప్రమోద్ కుటుంబానికి న్యాయం చేయాలని అంటున్నారు. రియాజ్ కుటుంబంపై ఇప్పటికి వేధింపులు జరుగుతున్నాయని... ఆ కుటుంబంలోని చిన్న పిల్లలను రోడ్ల మీద వేధిస్తున్నారని... దీనిపై వాళ్ళకు న్యాయం జరగాలి అభ్యర్థిస్తున్నారు. మొత్తం కేసులో ఆసిఫ్ పాత్ర ఉందని రియాజ్ కుటుంబ సభ్యులు అనుమాన పడుతున్నారు. అతనిపై లోతుగా విచారణ చేయాలన్నారు. ఈ బూటకపు ఎన్కౌంటర్లో భాగమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులకు తాము వ్యతిరేకం కాదని ఈ ఎన్కౌంటర్ను కొందరు పోలీసులు కుట్రపూరితంగా చేశారని మండిపడుతున్నారు. సీబీఐతో విచారణ జరిపించాలని తెలంగాణ ప్రభుత్వానికి అభ్యర్థించామని వారు వినకపోయే సరికి జాతీయ స్థాయిలో పోరాడుతున్నామని అన్నారు. మీడియాతో మాట్లాడిన సందర్భంగా రియాజ్ తల్లి భావోద్వేగానికి గురయ్యారు. "నా కొడుకు మెడ విరిచేశారు. పొట్టలో నుంచి పేగులు బయటకు వచ్చాయి. దారుణంగా చంపేశారు. నా కొడుకు నిజంగా హంతకుడు అయితే ఆ ఆధారాలు చూపించండి. నాకు మనశ్శాంతిగా ఉంటుంది.

ఏ తల్లికైన కొడుకు కొడుకేగా.. నా కొడుకుకు జరిగినట్లు ఎవరికి జరగకూడదు. నా కొడుకు చనిపోయినప్పుడు, అంతిమ యాత్రలో తీసుకెళ్తుంటే పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. నా కొడుకు అంతిమ యాత్రలో పోలీసులు వచ్చి ఎక్కడా ఆగనివ్వకుండా పంపించేశారు. శ్మశాన వాటికలో అంత్యక్రియలు చేస్తుంటే, ఇక్కడ చేయకూడదు అని వెళ్లగొట్టారు. ఎవరి కొడుకుకైనా ఇలాంటి పరిస్థితి రాకూడదు." అని కంటతడి పెట్టుకున్నారు.రియాజ్ ఎన్కౌంటర్ ఘటనపై సోషల్ యాక్టివిస్ట్ మాట్లాడుతూ... రియాజ్ ఒక పోలీస్ అధికారిని నిజంగా చంపితే అతను నిజామాబాద్లో ఉంటాడా.. వాళ్ళ ఫ్యామిలీని తీసుకొని పారిపోడా? పోలీసులు తన కుటుంబాన్ని హింసిస్తున్నారని రియాజ్ తానే స్వయంగా లొంగిపోయాడు. లొంగిపోయిన తరువాత పోలీసులు అతనిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి, చిత్రహింసలు పెట్టారు. అతను కస్టడీలోనే చనిపోయాడు. రియాజ్ చనిపోయాక అతన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి, 407 ఖైదీల రూంలో పెట్టారు, 4వ ఫ్లోర్లో ఉన్న రోగులు అందరిని ఖాళీ చేయించారు. చేతులు కట్టేసి ఉంటాయి.. రియాజ్ మెడ విరిగిపోయింది, శరీరం మీద తీవ్ర గాయాలు ఉన్నాయి. అలాంటి మనిషి పోలీసులను ఎదిరించి గన్ లాక్కుంటాడా?. అలా చెప్పి, పోలీసుల ఉన్నతాధికారుల కస్టడీలో బతికే ఉంటే ఆసుపత్రికి తీసుకెళ్లినప్పుడు నడుచుకుంటునో, వీల్ చైర్లోనో తీసుకెళ్తారు కదా.. ఆ సీసీటీవీ ఫుటేజ్ చూపించడం లేదు. మృతదేహం చూశాక అతని మెడ ఊగిపోతోంది, ముక్కు విరిగిపోయింది, పెదాలు పగిలిపోయాయి. దీనిపై సీబీఐ ఎంక్వేరీ వేసి నిజానిజాలు బయటకు చెప్పాలి. అని అన్నారు.

# వైసీపీ గూటికే విజయసాయి...



నెల్లూరు, నవంబర్ 8, విజయసాయిరెడ్డి యూటర్న్ తీసుకున్నారా? జగన్మోహన్ రెడ్డికి దగ్గర అవుతున్నారా? లిక్కర్ స్కామ్ కేసులో సాక్షులుగా ఉన్న ఆయన అల్లుడు పిటిషన్ వేయడం ఏంటి? వాంగ్మూలం వెనక్కి తీసుకోవాలని కోరడం ఏంటి? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. విజయసాయిరెడ్డి వ్యవహారంలో రెండు పరిణామాలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి. విశాఖ బీచ్ ను విధ్వంసం చేశారని ఆయన కుమార్తె కంపెనీ పై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. జీవీఎంసీ కి నష్టపరిహారం చెల్లించాలని ఆదేశాలు ఇచ్చింది. సమయంలో లిక్కర్ స్కాం కేసులో సాక్షులుగా ఉన్న రోహిత్ రెడ్డి, శరత్ చంద్రారెడ్డి ప్రత్యేక దర్యాప్తు బృందానికి ఇచ్చిన వాంగ్మూలాలను వెనక్కి తీసుకోవాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.కొన్ని నెలల కిందట విజయసాయిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. అయితే ఆయన వ్యవసాయం చేసుకుంటానని చెప్పుకొచ్చారు. అనూహ్యంగా లిక్కర్ స్కాం కేసులు అనధికారిక అప్రూవర్ గా మారారు. ఆయన ఇచ్చిన సమాచారంతోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై కేసుల నమోదు, అరెస్టులు జరిగాయని అంతా భావించారు. కానీ ఇటీవల విజయసాయిరెడ్డి ఫుల్ సైలెంట్ అయ్యారు. కనీసం ఎక్కడ ఉన్నారో కూడా తెలియడం లేదు. గతంలో విజయసాయి రెడ్డి అల్లుడు రోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు శరత్ చంద్రారెడ్డి లిక్కర్ స్కామ్ దర్యాప్తు చేస్తున్న సిట్ కు వాంగ్మూలం ఇచ్చారు. తమ కంపెనీల ద్వారా లిక్కర్ స్కాం నగదును చలామణి చేశారని.. అందులో రూపాయి కూడా తాము సంపాదించలేదని చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఆ వాంగ్మూలాన్ని వెనక్కి ఇప్పించాలని కోర్టులో వారు పిటిషన్ దాఖలు చేయడం మాత్రం సంచలనంగా మారింది. దీని వెనుక విజయసాయిరెడ్డి ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.కచ్చితంగా కేసులకు భయపడి విజయసాయిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారని సాక్షాత్ జగన్మోహన్ రెడ్డి చెప్పుకొచ్చారు. వైసీపీ శ్రేణులు సైతం ఇదే విషయాన్ని చెప్పుకుంటూ వస్తున్నాయి. ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి అసలు సూత్రధారుడు అన్న విజయసాయిరెడ్డి.. అవసరమైతే ప్రత్యేక దర్యాప్తు బృందానికి అన్ని వివరాలు సమర్పిస్తానని చెప్పుకొచ్చారు. మొత్తం విజయసాయిరెడ్డి ఇచ్చిన వివరాలతోనే ఇప్పటి వరకు అరెస్టులు జరుగుతున్నాయని అంతా భావించారు. అయితే ఇప్పుడు ఆయన అల్లుళ్ల ఇద్దరు పిటిషన్లు దాఖలు చేయడంతో.. విజయసాయిరెడ్డి అడ్డం తిరిగారు అన్న టాక్ వినిపిస్తోందివిజయసాయిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరతారని ప్రచారం సాగింది. ఆయనకు ఇప్పుడు ఆప్షన్ లేదు. జగన్మోహన్ రెడ్డికి గత్యంతరం లేదు. జగన్ పక్కన విజయసాయిరెడ్డి ఉండడంతో చాలా రకాల పనులు ఇట్టే జరిగిపోయేవి. ఢిల్లీ స్థాయిలో చాలా పనులను చక్కదిద్దే వారు విజయసాయిరెడ్డి. కానీ జగన్మోహన్ రెడ్డికి ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. పేరు మోసిన బిగ్ హాండ్స్ కలిసి రావడం లేదు. ఇటువంటి తరుణంలో విజయసాయిరెడ్డి తో రాజీ చేసుకుంటే మంచిదన్న అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఏ కేసులకు భయపడి వైసీపీ నుంచి బయటకు వచ్చారో.. అది నెరవేరడం లేదు. అందుకే విజయసాయిరెడ్డి నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# జంతువుల కొవ్వుతో నెయ్యి...

కాకినాడ, నవంబర్ 8, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో కల్తీ నెయ్యి దందా కలకలం రేపుతోంది. పిఠాపురం కేంద్రంగా జంతువుల కొవ్వుతో నెయ్యి తయారు చేస్తున్నారని అనేక ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు తనిఖీలు చేసి కొవ్వును గుర్తించారు. అనంతరం నమూనాలు.. ఆహార నియంత్రణ విభాగానికి పంపించారు. అయితే జంతు కొవ్వు కలిసిన ఈ కల్తీ నెయ్యి వల్ల ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.నెయ్యిని చాలా మంది ఇష్టంగా తింటుంటారు. వేడి వేడి అన్నంలో పచ్చడి కలుపుకుని.. కాస్త నెయ్యి వేసి తింటే అద్భుతమే! వంటల్లో మంచి ఫ్లేవర్, టేస్ట్ రావడానికి కూడా నెయ్యి విరివిగా ఉపయోగిస్తుంటారు. అయితే ప్రజల అవసరాన్ని కొందరు క్యాష్ చేసుకుంటున్నారు. కల్తీ నెయ్యి తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. తాజాగా ఈ ఘటన ఆంధ్రప్రదేశ్‌లో వెలుగు చూసింది. ఏకంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్య వహిస్తున్న పిఠాపురం కేంద్రంగా అక్రమ నెయ్యి దందా సాగుతున్నట్లు అనేక ఫిర్యాదులు వస్తున్నాయి.ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా ఎన్నికైన పిఠాపురంలో జంతు కొవ్వుతో నెయ్యి తయారు చేస్తున్నారని ఫిర్యాదుల అనేక ఫిర్యాదులు వచ్చాయి. దీంతో అధికారులు రంగంలోకి దిగి తనిఖీలు చేపట్టారు. అయితే తనిఖీల్లో జంతువుల కొవ్వును గుర్తించడం కలకలం రేపుతోంది. బుధవారం (నవంబర్ 5న) అర్ధరాత్రి పిఠాపురం పట్టణంలోని అన్నపూర్ణా థియేటర్ వెనుక.. మాధవనగర్‌లోని ఓ ఇంట్లో జంతు కొవ్వు నిల్వలను హిందూ సంఘాలు గుర్తించాయి. అనంతరం వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఆ ఇంటిని సీజ్ చేశారు. గురువారం సాయంత్రం ఎస్సై మణికుమార్, ఆర్ఐ వెంకటేష్, పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్ కల్తీ నెయ్యి తయారు చేస్తున్న ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. ఆ ప్రదేశంలో 12 డబ్బాల కొవ్వు, నెయ్యి ఉన్నట్లు గుర్తించారు. నమూనాలు సేకరించి ఆహార నియంత్రణ విభాగానికి పంపించారు. మిగిలిన జంతు కొవ్వును పారిశుద్ధ్య కార్మికులతో.. భూమిలో పూడ్చేస్తామని పోలీసులు తెలిపారు. ఈ విషయంపై భవన యజమాని మణికంఠపై కేసు నమోదు చేశామని పోలీసులు వెల్లడించారుకేంద్రంగా గత కొంత కాలంగా కల్తీ నెయ్యి తయారవుతోందని విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు దువ్వా వెంకటేశ్వరరావు ఆరోపించారు. పిఠాపురం నియోజకవర్గంలో కల్తీ నెయ్యి తయారు చేసే స్థావరాలు పెరిగిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పశువుల కొవ్వు, కల్తీ నెయ్యి గుర్తించి అధికారులకు ఫిర్యాదు చేసినా.. పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. అంతేకాకుండా ఈ కల్తీ నెయ్యిని ఆలయాలకు సరఫరా చేస్తున్నారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు.కల్తీ నెయ్యిలో అనారోగ్యకరమైన జంతు కొవ్వులు, నూనెలు కలిస్తే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరిగి గుండె జబ్బులు వచ్చే ప్రమాదముంది. ఇలాంటి నెయ్యి తినడం వల్ల అజీర్తి, కడుపు ఉబ్బరం, కడుపు నొప్పి, వికారం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. కల్తీ నెయ్యి వల్ల అలర్జీలు కూడా వచ్చే ప్రమాదముంది. వీటిలో పోషకాలు ఉండకపోవడానికి తోడు.. శ్వాసకోస సంబంధిత వ్యాధులు తెచ్చి పెడతాయట. చర్మ వ్యాధులు, రోగనిరోధక శక్తి తగ్గడం, ఎముకలపై కూడా ప్రభావం చూపిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

# నానికే కాపుకాస్తారా...



విజయవాడ, నవంబర్ 8,మాజీ మంత్రి పేర్ని నానికి క్రేజ్ ఉంది. మచిలీపట్నంలో ఆయనకు కాపు సామాజికవర్గం కూడా అండగా ఉండేది. ఎక్కువ మంది కాపులు ఆయనకు మద్దతిచ్చేవారు. కానీ 2019 ఎన్నికల తర్వాత పేర్ని నాని పై కాపుల్లో వ్యతిరేకత మొదలయింది. పేర్ని నాని ఒంటికాలిపై పవన్ కళ్యాణ్ పై లేస్తుండటం, ఆయనపై విమర్శలు చేస్తుండటంతో సొంత సామాజికవర్గం నానికి దూరమయిందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. పేర్ని నాని మంచి వాగ్దాటి ఉన్న నేత. నాడు జగన్ కేబినెట్ లో మంత్రిగా ఉండి పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేయడం వల్లనే కాపు సామాజికవర్గం నానికి దూరమయిందన్నది వాస్తవం. అంతకు ముందు ఆయనకు బలంగా నిలిచిన వర్గం కూడా ఆయన వైపు నిల్చోకపోవడానికి జనసేన కారణమని చెప్పాలి.. కొన్ని పరిణామాలు పేర్ని నానికి అనుకూలంగా మారుతున్నట్లు కనిపిస్తున్నాయి. పవన్ కళ్యాణ్ గత పదహారు నెలల నుంచి కొంత మౌనంగా ఉండటంతో పాటు కందుకూరు ఘటనపై మాట్లాడకపోవడంతో పాటు గతంలో మచిలీపట్నంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం, నామినేటెడ్ పదవుల్లో తమకు అన్యాయం జరిగిందని భావించడం, మచిలీపట్నంలో ప్రస్తుతం కాంట్రాక్టులు, నామినేటెడ్ పదవులు కొందరికే దక్కుతుండటంతో నానికి అనుకూలంగా క్రమంగా కాపులు కూడా మారుతున్నారన్నది వాస్తవం. ఇది ఎవరు అవునన్నా కాదన్నా నిజం. అక్కడి పరిస్థితుల్లో మార్పులు కనిపిస్తున్నాయి స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే ఖచ్చితంగా ఫలితాలు నాని వైపు ఉంటాయన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికతోనూ ఫలితాలు ఉంటాయని అంటున్నారు. మచిలీపట్నం జనసేనలో మాత్రం కూటమి సర్కార్ పై కొంత అసహనం ఏర్పడింది. అందులోనూ టీడీపీపై కొంత వ్యతిరేకతతో ఉన్నారు. పవన్ కళ్యాణ్ కూడా పార్టీ కోసం కష్టపడిన తమను పట్టించుకోవడం లేదన్న అభిప్రాయంలో ఉన్నారు. అయితే దీనిని పేర్ని నాని రాజకీయంగా ఉపయోగించుకునే అవకాశముంది. మంత్రి కొల్లు రవీంద్ర కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణంపై రోడ్డు విస్తరణ పనులు కూడా నాని బయటకు తెచ్చి తన వైపునకు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. మరి పేర్ని నాని ప్రయత్నాలు ఎంత వరకూ ఫలిస్తాయన్నది చూడాలి.

# నిమ్మకాయలకు మళ్లీ ఆశలు

రాజమండ్రి, నవంబర్ 8 టీడీపీలో సీనియర్ నేత నిమ్మకాయల చినరాజప్ప తిరిగి యాక్టివ్ అయ్యే అవకాశాలు కనిపిస్తుంది. ఆయనకు మంత్రి వర్గ విస్తరణలో అవకాశం లభిస్తుందన్న అంచనాల్లో నిమ్మకాయల అనుచరులున్నారు. దశాబ్దకాలం నుంచి టీడీపీనే నమ్ముకుని ఉన్న నిమ్మకాయల చినరాజప్ప 2014 ఎన్నికల్లో పెద్దాపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి చంద్రబాబు మంత్రివర్గంలో చేరారు. అప్పట్లో హోంమంత్రి బాధ్యతను చేపట్టారు. అంతేకాదు ఉప ముఖ్యమంత్రి పదవి కూడా లభించింది. చంద్రబాబుకు, లోకేశ్ కు అత్యంత సన్నిహితుడైన, నమ్మకమైన నేతగా ఆయన పేరు తెచ్చుకున్నారు. పెద్దాపురం నియోజకవర్గం నుంచి హ్యాట్రిక్ విజయం సాధించిన ఆయనకు ఈసారి మంత్రిపదవి దక్కలేదు కేవలం సామాజిక వర్గాల సమతూకంలో భాగంగానే నిమ్మకాయల చినరాజప్పకు



మంత్రిపదవి దక్కలేదు. అయితే వచ్చే ఏడాదిలో మంత్రి వర్గ విస్తరణ జరగనుందన్న సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఈసారి ఖచ్చితంగా నిమ్మకాయల చినరాజప్పకు మంత్రి పదవి దక్కుతుందన్న ఆశలో ఉన్నారు. ప్రస్తుతం ఉన్న కాపు సామాజికవర్గం మంత్రుల్లో నుంచి తప్పించిన వారి స్థానంలో రాజప్పకు అవకాశం దక్కుతుందని అంటున్నారు. తూర్పు గోదావరి జిల్లా కావడం ఒకింత మంత్రిపదవికి ఇబ్బందికరంగా మారుతుందంటున్న వ్యాఖ్యలు కూడా వినిపిస్తున్నాయి. జనసేనకు చెందిన ఇద్దరు మంత్రులు ఉండటంతో మరో కాపు సామాజిక వర్గానికి చెందిన వారికి ఎలా అప్పగిస్తారన్న ప్రశ్న కూడా కలుగుతుంది. కానీ పెద్దాపురం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నిమ్మకాయల చినరాజప్ప మాత్రం ఆశలు వదులుకోకుండా తన వంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. తూర్పు గోదావరి జిల్లాలో తానే పార్టీలో సీనియర్ కావడంతో పాటు పార్టీని నమ్ముకుని ఉండటం కూడా తనకు కలిసి వస్తుందని నమ్ముతున్నారు. కానీ సామాజికవర్గం కోణంలో చూస్తే మాత్రం కూటమి ప్రభుత్వంలో ఆయనకు మంత్రి పదవి దక్కే అవకాశాలు చాలా తక్కువేనని అంటున్నారు. ఈ టర్మ్ లో మంత్రి పదవి రాకపోతే వచ్చే ఎన్నికలకు తాను శాసనసభకు పోటీ చేయకుండా పార్టీ నామినేటెడ్ పదవి అంటే రాజ్యసభకు వెళ్లాలన్న యోచనలో కూడానిమ్మకాయల చినరాజప్ప ఉన్నట్లు తెలిసింది. మొత్తం మీద ఒక ప్రయత్నం చేస్తే పోయేదేముంది అన్న రీతిలో ఆయన తన వంతుగా ప్రయత్నాలు చేస్తున్నారట.

# మంత్రుల వ్యవహారశైలిపై అసంతృప్తి

గుంటూరు, నవంబర్ 8, ఏపీ క్యాబినెట్ మీటింగ్ జరిగే సమయాల్లో మంత్రుల పనితీరుపై సీఎం చంద్రబాబు తరచూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు వారి శాఖపై ఏమాత్రం పట్టు సాధించలేని పరిస్థితి నెలకొందని.. పేదలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడంలోను?ప్రతిపక్షం నుంచి వచ్చే విమర్శలను గట్టిగా తిప్పికొట్టడంలోను మంత్రుల ఇన్వాల్‌మెంట్ సరిగా ఉండడంలేదనే భావనలో సీఎం ఉన్నారనే గుసగసలు వినిపిస్తున్నాయి. అటు పార్టీ కార్యక్రమాల్లో యాక్టివ్‌గా మంత్రులు పాల్గొనలేకపోతున్నారనే చర్చ పార్టీ నేతల్లో ఉందట. సగం మంది మంత్రులు హైదరాబాద్, వైజాగ్, బెంగళూరులకు షటిల్ సర్వీస్ చేస్తున్నారనే విమర్శలున్నాయట. క్యాబినెట్ భేటీలో మంత్రుల తీరుపై చర్చ:. గత ఆరు నెలల కాలంలో వైసీపీ అధ్యక్షుడు జగన్ రాష్ట్రంలో అక్కడక్కడా పర్యటనలు చేస్తూ.. ప్రభుత్వం పై సంబంధింత శాఖల మంత్రుల పై ఆరోపణలు చేస్తున్నారు. అయినప్పటికీ ఆ శాఖలకు సంబంధించిన మంత్రులు గాని.. మిగిలిన వారు కానీ వైసీపీ నేతల నుంచి, జగన్ చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇవ్వడంలో విఫమలవుతున్నారనే చర్చ టీడీపీలో నడుస్తోందట. ఈ విషయమై ప్రతి క్యాబినెట్ భేటీలోను మంత్రుల తీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేస్తూనే ఉన్నారు.. ప్రజలను అయోమయానికి గురి చేస్తున్న వైసీపీ అధ్యక్షుడు:. వైసీపీ అధ్యక్షుడు జగన్ తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని, వాస్తవాలు ప్రజలకు చెప్పటంలో మంత్రులు వైఫల్యం చెందుతున్నారని చంద్రబాబు అసంతృ వ్యక్తం చేస్తూనే ఉన్నారట. చంద్రబాబు ఎన్నిసార్లు అసంతృప్తి వ్యక్తం చేసినా నేతల తీరులో మాత్రం మార్పు రావడం లేదట. తాజాగా మంత్రుల పై లోకేష్ సైతం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం పార్టీ నుంచి కానీ, మంత్రుల నుంచి కానీ గట్టి కౌంటర్ ఎందుకు ఇవ్వలేకపోయారని అడిగినట్లు టాక్ వినిపిస్తోంది. గ్రీవెన్స్‌సెల్‌ను పట్టించుకోవడం లేదని లోకేష్ ఆగ్రహం:. ప్రతిపక్షంగా వైసీపీ చేస్తున్న ఆరోపణలను మంత్రులు లైట్ తీసుకుంటున్నారనే ఫీలింగ్‌లో ఉన్న నాయకత్వానికి.. టీడీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గ్రీవెన్స్ సెల్‌ను కూడా ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదనే చర్చ నడుస్తోందట. ప్రజాదర్బార్ విషయంలో నారా లోకేష్ కూడా సీరియస్ అయినట్లు చెప్తున్నారు. ప్రజా దర్బార్‌ను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేసిన యువనేత, అసలు చాలా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు గ్రీవెన్స్ సెల్ నిర్వహించడం లేదని మండిపడ్డారట. ఇటీవల పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన లోకేష్, ఆ ప్రజా దర్బార్ కు వేల సంఖ్యలో ప్రజలు రావడంతో ఆశ్చర్యం వ్యక్తం చేశారట సుమారు ఐదు గంటల పాటు సమస్యలు విని అసలు ఎందుకు ఈ ఇంతమంది సమస్యలతో పార్టీ కార్యాలయానికి వచ్చారంటే నియోజకవర్గాల్లో పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారట.

# అభివృద్ధిపైనే ఆశలు

విజయవాడ, నవంబర్ 8, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధిపైనే ఫోకస్ పెట్టారు. విడిపోయి నష్టపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలని ఏడు పదులు దాటిన వయసులోనూ చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలను ఎవరూ కాదనలేరు. పెట్టుబడుల కోసం ఒక ముఖ్యమంత్రి కాలికి బలపం కట్టుకుని విదేశాల చుట్టూ తిరగడం ఒక్క చంద్రబాబు విషయంలోనే చూస్తున్నాం. ఆయన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి తనకంటూ రాజకీయాల్లో ఒక మార్క్ ను క్రియేట్ చేసుకోవాలని పడుతున్న తపన స్పష్టంగా కనపడుతుంది. అందుకే వయసును, అలసటను లెక్క చేయకుండా ఆయన పనిచేస్తున్నారు. అయితే కార్యకర్తలు మాత్రం చంద్రబాబు పనితీరుపై కొంత అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు గతంలో జరిగిన పొరపాట్లను కూడా గుర్తించడం లేదని కార్యకర్తలే సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. కేవలం అభివృద్ధి సంక్షేమం తమను మరొకసారి అధికారంలోకి తెస్తుందన్న నమ్మకంతో చంద్రబాబు ఉన్నారు. కానీ టీడీపీ కార్యకర్తలు మాత్రం అందుకు విరుద్ధంగా సోషల్ మీడియాలో తమ అభిప్రాయాలను పోస్టు చేస్తుండటం పార్టీలో చర్చనీయాంశమైంది. 1999లో రెండోసారి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు సైబరాబాద్ ను అభివృద్ధిని చేసినప్పటికీ 2004 ఎన్నికల్లో దాని చుట్టు పక్కల పరిధిలో ఉన్న యాభై శాసనసభ నియోజకవర్గాల్లో రాజేంద్ర నగర్ నియోజకవర్గం మినహా మరే చోట టీడీపీ గెలవలేకపోవడాన్ని ఈ సందర్భంగా కార్యకర్తలు గుర్తు చేస్తున్నా 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మరోసారి అమరావతితో పాటు అనంతపురంలో కియా పరిశ్రమను తెచ్చారని, కానీ అమరావతి చుట్టు పక్కలతో పాటు, అనంతపురంలో కియా పరిశ్రమను ఏర్పాటు చేసినప్పటికీ అక్కడ పార్టీ పూర్తిగా 2019 ఎన్నికల్లో చతికలపడటానానికి గల కారణాలను కూడా గుర్తుంచుకోవాలని మరికొందరు కోరుతున్నారు. గతంలో కంటే ఈసారి కాస్త భిన్నంగా చంద్రబాబు అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని కూడా సమపాళ్లలో తీసుకెళుతున్నా వచ్చే ఎన్నికల నాటికి పరిస్థితులు టీడీపీకి అనుకూలంగా ఉంటాయన్న గ్యారంటీ ఉందా? అని కొందరు నేరుగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా చంద్రబాబు వాస్తవంలోకి వచ్చి కార్యకర్తల సంక్షేమాన్ని కూడా పట్టించుకోవాలని కోరుతున్నారు.

# పొలిటికల్ టర్న్ తీసుకున్న డ్రగ్స్ కేసు

విశాఖపట్టణం, నవంబర్ 8, విశాఖలో చోటుచేసుకున్న డ్రగ్స్ కేసు ఇప్పుడు రాజకీయ మలుపు తిరుగుతోంది. ఈ కేసులో వైసీపీ స్టూడెంట్ వింగ్ నాయకుడు కొండారెడ్డి అరెస్టు వివాదాస్పదంగా మారింది. పోలీసులు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నామని చెబుతుండగా, వైసీపీ మాత్రం దీనిని ప్రభుత్వ కుట్రగా పేర్కొంటోంది. పార్టీ నేతలు, కార్యకర్తలు పోలీసు వ్యవహారాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ఆరోపణల ప్రకారం.. కొండారెడ్డిని ఉదయం 7 గంటల సమయంలోనే పోలీసులు అరెస్టు చేశారని, అయితే కేసు నమోదు మాత్రం సాయంత్రం 4.30కి చేశారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో అధికారుల పాత్రపై వైసీపీ అనుమానం వ్యక్తం చేస్తోంది. పార్టీ నాయకులు పలు వీడియోలు, టైమ్ స్టాంపులు ఆధారంగా చూపిస్తూ.. అరెస్టు సాయంత్రం జరిగిందని పోలీసులు చెబుతుంటే, ఉదయం 11.30 గంటలకు టీడీపీ అధికారిక సోషల్ మీడియా పేజీలో అరెస్ట్ ఫోటోలు ఎలా వచ్చాయి? అని ప్రశ్నించారు. కొండారెడ్డి అరెస్టు అనంతరం ఆయనను సమీపంలోని టాస్క్ ఫోర్స్ పోలీస్‌స్టేషన్ (మూడే కిలోమీటర్ల దూరంలో)కి తీసుకెళ్లకుండా.. 14 కిలోమీటర్ల దూరంలో ఉన్న మరో స్థలానికి తీసుకెళ్లారని వైసీపీ ఆరోపిస్తోంది. ఆ టైమ్‌లో కొండారెడ్డి ఎక్కడ ఉన్నారు? ఎవరిని కలిశారు? ఎవరైనా ఒత్తిడి చేశారా? అనే ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని పార్టీ నేతలు డిమాండ్ చేశారు. అరెస్టు అనంతరం కొండారెడ్డి మీడియా ముందు కన్నీళ్లతో మాట్లాడుతూ.. నా కొడుకును నిర్దోషిగా లాక్కెళ్లి, ప్రైవేట్ పార్ట్స్‌పై కొట్టి బలవంతంగా నేరాన్ని ఒప్పించారని ఆరోపించారు. డ్రగ్స్ కేసుతో తన కుమారుడికి ఎలాంటి సంబంధం లేదని, అవసరమైతే ఏ టెస్టుకైనా సిద్ధంగా ఉన్నామని కుటుంబ సభ్యులు స్పష్టం చేశారు. వైసీపీ నేతలు ఈ ఘటనను రాజకీయంగా ప్రేరేపిత అరెస్టుగా పేర్కొంటూ.. హోమ్ మినిస్టర్ కేవలం జగన్‌ని విమర్శించడానికే ఉన్నారు. ప్రజల భద్రత గురించి పట్టించుకోవడం లేదు అని వైసీపీ ప్రతినిధులు వ్యాఖ్యానించారు.. ఇక వైసీపీ మహిళా నాయకులు కూడా హోమ్ మినిస్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఎన్సీఆర్బీ రిపోర్టు ప్రకారం, అమ్మాయిల మిస్సింగ్ కేసులు రాష్ట్రంలోనే అత్యధికంగా నమోదయ్యాయి. ఈ పరిస్థితుల్లో ఆమె ఏ హోమ్ కి మినిస్టర్ అంటూ వైసీపీ విమర్శలు గుప్పించారు. కొండారెడ్డి అరెస్టు వ్యవహారంలో వైసీపీ వీడియోలు బయట పెట్టడంతో డైలమాలో కూటమి ప్రభుత్వం పడిందని విమర్శించారు.

# కారు బీభత్సంలో ముగ్గురు మృతి

జగ్గంపేట, కాకినాడ జిల్లాలో 16 నెంబర్ జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడ మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. అన్నవరం నుంచి జగ్గంపేట వస్తున్న కారు మార్గమధ్యలోని కిర్లంపూడి మండలం సోమవరం గ్రామం జంక్షన్ వద్ద వచ్చేసరికి కారు యొక్క టైరు బరస్ట్ అవడంతో బైకును రిక్షాను ఢీ కొట్టి అక్కడితో ఆగకుండా బస్ స్టాప్ లోకి దూసుకుపోయింది.. దీంతో అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందగా, మరో నలుగురికి తీవ్రంగా గాయాలు అవ్వడంతో చికిత్స నిమిత్తం ప్రత్తిపాడు ఆస్పత్రి తరలించారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించి అన్ని విధాల ఆదుకుంటానని హామీ ఇచ్చారు. కిర్లంపూడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు..

# దుగ్గిరాల లో వ్యాపారి దారుణ హత్య

మంగళగిరి,దుగ్గిరాలలో వ్యాపారి దారుణ హత్య జరిగింది. వీరబాబు అనే వ్యాపారిని దుండగులు హత్య చేసారు. అప్పు ఇవ్వలేదనే వీరబాబును నవీన్, కృష్ణ హత్య చేసారు. నిందితులు నవీన్, కృష్ణ పరారీలో వున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# స్పోర్ట్స్ న్యూస్

# ఆసియా కప్ వివాదం ముగిసినట్టే..! పరిష్కారానికి ప్రత్యేక కమిటీని వేసిన ఐసీసీ..!







భారత్–పాకిస్తాన్ మధ్య తలెత్తిన ఆసియా కప్ వివాదాన్ని పరిష్కరించేందుకు ఐసీసీ ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఒమన్ క్రికెట్ బోర్డు చైర్మన్ పంకజ్ ఖిమ్జీ నేతృత్వం వహించనున్నారు. గతంలో పలు వివాదాల సమయంలో ఆయన మధ్యవర్తిత్వం వహించారు. ఓ నివేదిక ప్రకారం.. ఐసీసీ బోర్డు సమావేశంలో బీసీసీఐ ఆసియా కప్ ట్రోఫీ వివాదాన్ని లేవనెత్తింది. దాంతో ఐసీసీ ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని కమిటీని ఏర్పాటు చేసింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన ఆసియా కప్‌లో పాక్‌పై భారత్ విజేతగా నిలిచింది. అయితే, పీసీబీ, ఏసీసీ చైర్మన్‌గా ఉన్న మొహ్సిన్ నఖ్వీ ట్రోఫీని ప్రదానం చేసేందుకు వేదికపైకి రాగా.. టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ట్రోఫీ తీసుకునేందుకు నిరాకరించాడు.నఖ్వీ పాక్ హోం మంత్రిగా కొనసాగుతుండడంతో ట్రోఫీని అందుకునేది లేదని స్పష్టం చేశాడు. భారత్‌లో ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడంలో ఆయన పాత్రపై అభ్యంతరాలు వ్యక్తం ట్రోఫీని అందుకునేందుకు సూర్య నిరాకరించినట్లు నివేదికలు తెలిపాయి. ఏసీసీ అధ్యక్షుడిగా ట్రోఫీని ప్రదానం చేసే అధికారం తనకు మాత్రమే ఉందని నఖ్వీ స్పందించగా.. ఆ తర్వాత ట్రోఫీ లేకుండానే టీమిండియా సంబురాలు చేసుకుంది. దాంతో నొచ్చుకున్న నఖ్వీ ఆసియా కప్, మెడల్స్‌ను తీసుకెళ్లిపోయారు. ఐసీసీ బోర్డు సమావేశంలో బీసీసీఐ ఈ అంశాన్ని లేవనెత్తింది. సమావేశంలో వాతావరణం స్నేహపూర్వకంగా ఉండగా.. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా వంటి బోర్డులు రెండుదేశాలను శాంతింప చేసేందుకు ప్రయత్నించాయి.ట్రోఫీని వివాదాన్ని పరిష్కరించేందుకు ముగ్గురు సభ్యులతో కమిటీని వేసేందుకు అంగీకరించినట్లుగా సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ సమావేశానికి పీసీబీ చైర్మన్ నఖ్వీ సైతం హాజరయ్యారు. భారత్, పాక్ రెండు క్రికెట్ ప్రపంచంలో కీలకమైన సభ్యదేశాలని.. విభేదాలను పరిష్కరించేందుకు ఐసీసీ బోర్డు అంగీకరించదని మీడియా నివేదికలు తెలిపాయి. పాక్ సెనేట్ కీలక సమావేశం వాయిదా పడినందున.. నఖ్వీ చివరి నిమిషంలో దుబాయిలో జరిగిన సమావేశానికి హాజరయ్యారు. ట్రోఫీ వివాదాన్ని పరిష్కార బాధ్యతలను ఒమన్ క్రికెట్ బోర్డు చైర్మన్ ఖిమ్జీపై ఉండగా.. రెండుదేశాల బోర్డులతో ఆయనకు సత్సంబంధాలున్నాయి. దాంతో వివాదం సమసిపోతుందని ఐసీసీ భావిస్తున్నది.

# తిలక్ వర్మకు అన్యాయం?

టీమిండియా స్టార్ బ్యాటర్, తెలుగు తేజం తిలక్ వర్మకు జట్టులో అన్యాయం జరుగుతుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బ్రిస్బేన్ వేదికగా జరిగిన ఆఖరి మ్యాచ్‌లో తిలక్ వర్మకు తుది జట్టులో అవకాశం దక్కలేదు. టీమిండియా నయా ఫినిషర్ రింకూ సింగ్ కోసం తిలక్ వర్మను తుది జట్టు నుంచి తప్పించారు. అయితే ఈ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ముఖ్యంగా టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఆటగాళ్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాడని మాజీ క్రికెటర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆఖరి టీ20లో తిలక్ వర్మను ఎందుకు పక్కనపెట్టారో అర్థం కావడం లేదని మండిపడుతున్నారు. టీ20 ప్రపంచకప్ సన్నాహకాల్లో భాగంగానే జట్టులో ప్రయోగాలు చేస్తున్నామని, అందరికి అవకాశాలు ఇస్తున్నామని చెబుతున్నప్పటికీ.. ఈ నిర్ణయాలు సరిగ్గా లేవని విమర్శిస్తున్నారు.అంతర్జాతీయ టీ20ల్లో గతేడాదిగా నిలకడగా రాణిస్తున్న తిలక్ వర్మను తుది జట్టు నుంచి తప్పించడం ఏంటని నిలదీస్తున్నారు. సౌతాఫ్రికా పర్యటనలో సెంచరీలు బాదినా.. ఆసియా కప్ 2025లో పాకిస్థాన్‌పై తీవ్ర ఒత్తిడిలో మ్యాచ్ విన్నింగ్ నాక్ ఆడిన ప్లేయర్‌కే తుది జట్టులో చోటు లేకపోతే.. ఆటగాళ్ల మైండ్ సెట్ ఎలా ఉంటుందని, అసలు వారికి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.ఓపెనర్లు మినహా మిగతా బ్యాటర్లు ఏ స్థానంలోనైనా ఆడాలని సూర్య చెప్పిన మాటలను కూడా తప్పుబడుతున్నారు. ఇది ఆటగాళ్లపై మానసికంగా ప్రభావం చూపుతుందని హెచ్చరిస్తున్నారు. బ్యాటర్లతో మ్యూజికల్ ఛైర్ ఆడితే టీమిండియా తీవ్రంగా నష్టపోతుందని అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతానికి ఫలితాలు సానుకూలంగా ఉండటంతో ఎవరూ గంభీర్ నిర్ణయాలను ప్రశ్నించడం లేదని, కానీ వైఫల్యం ఎదురైనప్పుడు దుమ్మెత్తి పోస్తారని హితవు పలుకుతున్నారు.అంతర్జాతీయ క్రికెట్‌లో ఒకే ఒక్క ఫార్మాట్ ఆడే తిలక్ వర్మకు రెస్ట్ ఇవ్వడం ఏంటని? కనీసం బౌలింగ్ కూడా చేయని ఆటగాడిని రెస్ట్ పేరిట పక్కన పెట్టారని విమర్శిస్తున్నారు. టీ20 ప్రపంచకప్ జట్టు నుంచి తిలక్ వర్మను తప్పించే ప్రయత్నం జరుగుతుందా? అని సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే శుభ్‌మన్ గిల్ కోసం సంజూ శాంసన్‌ను జట్టు నుంచి తప్పించారని, ఇప్పుడు తిలక్ వర్మను అలానే సైడ్ చేసే ప్రయత్నం చేస్తున్నారా? అని మండిపడుతున్నారు. బ్యాటర్లకు ఖచ్చితమైన బ్యాటింగ్ పొజిషన్ లేకుంటే ఎలా రాణిస్తారని ప్రశ్నిస్తున్నారు.శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్ విఫలమైనా వరుస అవకాశాలు ఇస్తున్న మేనేజ్‌మెంట్ ఇతర ఆటగాళ్ల విషయంలో మాత్రం భిన్నంగా ప్రవర్తిస్తుందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ సిరీస్‌లో నాలుగు మ్యాచ్‌లు ఆడిన తిలక్ వర్మకు మూడు సార్లు బ్యాటింగ్ చేసే అవకాశం దక్కింది. కానీ ఈ మూడు మ్యాచ్‌ల్లో తిలక్ వర్మ 0, 29, 5 పరుగులే చేశాడు.



# చరిత్ర సృష్టించిన అభిషేక్ శర్మ.. కెప్టెన్ రికార్డ్ బద్దలు!

టీమిండియా స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో బంతుల పరంగా అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న ఆఖరి మ్యాచ్‌లో అభిషేక్ శర్మ ఈ ఫీట్ సాధించాడు. ఈ క్రమంలో సూర్యకుమార్ యాదవ్ రికార్డ్‌ను బ్రేక్ చేశాడు.అభిషేక్ శర్మ 1000 పరుగులు చేసేందుకు 528 బంతులు ఆడాడు. ఈ జాబితాలో అభిషేక్ శర్మ తర్వాత సూర్యకుమార్ యాదవ్(573 బంతులు), ఫిల్ సాల్ట్(599), గ్లేన్ మ్యాక్స్‌వెల్(604), ఆండ్రూ రస్సెల్, ఫిన్ అలెన్(609) అభిషేక్ శర్మ తర్వాతి స్థానాల్లో ఉన్నారు.ఇన్నింగ్స్‌ల పరంగా మాత్రం అంతర్జాతీయ టీ20ల్లో అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన రెండో భారత బ్యాటర్‌గా అభిషేక్ శర్మ నిలిచాడు. 27 ఇన్నింగ్స్‌ల్లో 1000 పరుగులు చేసి కోహ్లీ అగ్రస్థానంలో ఉండగా.. అభిషేక్ శర్మ(28), సూర్యకుమార్ యాదవ్(31), రోహిత్ శర్మ(40) తర్వాతి స్థానాల్లో ఉన్నారు.వర్షం అంతరాయం కలించిన ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ మ్యాచ్ ఆగిపోయే సమయానికి 4.5 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 52 పరుగులు చేసింది. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్(16 బంతుల్లో 6 ఫోర్లతో 29 బ్యాటింగ్), అభిషేక్ శర్మ(13 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 23) దూకుడుగా ఆడారు.బెన్ ద్వార్షుయిస్ వేసిన తొలి ఓవర్‌లోనే ఐదు పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అభిషేక్ శర్మ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను గ్లేన్ మ్యాక్స్‌వెల్ నేలపాలు చేయగా.. 11 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద నాథన్ ఎల్లిస్ బౌలింగ్‌లో ఇచ్చిన మరో ఈజీ క్యాచ్‌ను ద్వార్షుయిస్ చేజార్చాడు. ఈ రెండు అవకాశాలతో అభిషేక్ చెలరేగాడు. క్యాచ్ వదిలిన మరుసటి బంతికే సింగిల్ తీసి టీ20ల్లో 1000 పరుగుల మైలురాయి అందుకున్నాడు. ఆ తర్వాత భారీ సిక్సర్ బాది జోరు కనబర్చగా.. ప్రతికూల వాతావరణం మ్యాచ్‌కు అడ్డంకిగా మారింది. ఆ తర్వాత భారీ వర్షం కురవడంతో ఆటగాళ్లు డ్రెస్సింగ్ రూమ్‌కే పరిమితమయ్యారు.



# క్రికెటర్స్ కు భారీగా బహుమతులు

ముంబై, నవంబర్ 8, భారత క్రికెట్ జట్టు మహిళల ప్రపంచ కప్ 2025 గెలిచి చరిత్ర సృష్టించింది. టీమ్ ఇండియా ప్రపంచ ఛాంపియన్ కావడంతో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) దాదాపు 40 కోట్ల రూపాయల ప్రైజ్ మనీ అందించింది. అలాగే, భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ (ఃఅఅఎ) కూడా భారత జట్టు ఆటగాళ్లకు, సిబ్బంది సభ్యులకు 51 కోట్ల రూపాయల బహుమతిని ప్రకటించిందిభారత్ ప్రపంచ కప్ గెలిచిన తర్వాత, పలు రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్రానికి చెందిన క్రీడాకారులను సత్కరిస్తున్నాయి, వారు భారత ప్రపంచ కప్ జట్టులో సభ్యులుగా ఉన్నారు. టీమ్ ఇండియా క్రీడాకారిణులకు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు కోట్లాది రూపాయల ప్రైజ్ మనీని అందజేస్తున్నారు. శ్రీ చరణి, స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, రేణుకా ఠాకూర్, రాధా యాదవ్ సహా పలువురు క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయల నజరానాను అందించాయి.

శ్రీ చరణికి ప్రభుత్వ ఉద్యోగం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీమ్ ఇండియా స్టార్ ప్లేయర్, లెఫ్ట్–ఆర్మ్ స్పిన్నర్ శ్రీ చరణిని కలిశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీ చరణికి ప్రపంచ ఛాంపియన్ అయినందుకు 2.5 కోట్ల రూపాయలు అందజేసింది. దీనితో పాటు 1000 చదరపు గజాల స్థలాన్ని కూడా బహుమతిగా ఇచ్చింది. చంద్రబాబు నాయుడు శ్రీ చరణికి రాష్ట్రంలో గ్రూప్–1 అధికారిగా ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు.

మహారాష్ట్ర ప్రభుత్వం 2.25 కోట్ల రూపాయలు అందించింది

మహారాష్ట్ర ప్రభుత్వం భారత జట్టుకు చెందిన ముగ్గురు క్రీడాకారిణులు, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, స్టార్ బ్యాట్స్ ఉమెన్ జెమీమా రోడ్రిగ్స్, లెఫ్ట్–ఆర్మ్ స్పిన్నర్ రాధా యాదవ్‌కు 2.25 కోట్ల రూపాయలను బహుమతిగా అందించింది. టీమ్ ఇండియా కోచ్ అమోల్ మజుందార్ కూడా మహారాష్ట్రకు చెందిన వారే. మహారాష్ట్రలో దేవేంద్ర ఫడ్నవీస్ ప్రభుత్వం అమోల్ మజుందార్‌కు 22.50 లక్షల రూపాయల చెక్ అందజేసింది.

శ్రీ చరణి నుంచి స్మృతి మంధాన వరకు ప్రభుత్వాలు ఇచ్చిన ప్రైజ్‌మనీ ఇదే! ఏ రాష్ట్రం ఎన్ని కోట్లు ఇచ్చింది?

క్రాంతి గౌడ్‌కు కూడా సత్కారం

భారత మహిళా క్రికెట్ జట్టుకు చెందిన మీడియం పేసర్ క్రాంతి గౌడ్‌ను మధ్యప్రదేశ్ ప్రభుత్వం సత్కరించింది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ క్రాంతి గౌడ్‌కు 1 కోటి రూపాయల నజరానాను ప్రకటించారు. సీఎం మోహన్ యాదవ్ క్రాంతి గౌడ్ తల్లిదండ్రులను కూడా సత్కరించారు.

శ్రీ చరణి నుంచి స్మృతి మంధాన వరకు ప్రభుత్వాలు ఇచ్చిన ప్రైజ్‌మనీ ఇదే! ఏ రాష్ట్రం ఎన్ని కోట్లు ఇచ్చింది?

రేణుకా ఠాకూర్‌కు హిమాచల్ ప్రభుత్వం బహుమతి


హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు టీమ్ ఇండియాకు చెందిన స్టార్ బౌలర్ రేణుకా ఠాకూర్‌కు మహిళల ప్రపంచ కప్‌లో అద్భుతమైన బౌలింగ్ చేసినందుకు, అలాగే భారత్ ప్రపంచ ఛాంపియన్ కావడంలో భాగమైనందుకు 1 కోటి రూపాయలు అందజేస్తామని ప్రకటించారు. దీనితోపాటు హిమాచల్ ప్రభుత్వం రేణుకాకు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చింది. హిమాచల్ ప్రదేశ్‌కు వచ్చిన తర్వాత రేణుకా ఠాకూర్‌ను ఘనంగా సత్కరిస్తామని సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు అన్నారు. టీమ్ ఇండియా ప్రపంచ కప్ 2025 గెలిచిన తర్వాత హిమాచల్ సీఎం రేణుకాతో ఫోన్‌లో మాట్లాడి విజయంపై అభినందనలు తెలిపారు.

# ఐదో మ్యాచ్ వర్షార్పణం.. టీ20 సిరీస్ విజేతగా టీమిండియా..!

ఆసియా కప్ ఛాంపియన్ భారత జట్టు (మరో పొట్టి సిరీస్ పట్టేసింది. ఆస్ట్రేలియాతో జరగాల్సిన చివరి టీ20 వర్షార్పణం కావడంతో 2–1తో సిరీస్ కైవసం చేసుకుంది టీమిండియా. గబ్బాలో భారత ఇన్నింగ్స్ 4.5 ఓవర్ వద్ద అంతరాయం కలిగించిన వర్షం.. ఎంతకూ తగ్గకపోవడంతో అంపైర్లు చివరకు ఆటను రద్దు చేశారు. దాంతో.. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు విజయాలు సాధించిన సూర్యకుమార్ యాదవ్ బృందం విజేతగా నిలిచింది.



# టీ20ల్లో నయా థౌజండ్‌వాలా.. సరికొత్త చరిత్ర సృష్టించిన అభిషేక్..!



టీ20ల్లో వీరబాదుడుకు కేరాఫ్ అయిన అభిషేక్ శర్మ మరో రికార్డు నెలకొల్పాడు. ఆస్ట్రేలియా పర్యటనలో దంచికొడుతున్న అభిషేక్ పొట్టి క్రికెట్‌లో వెయ్యి పరుగుల మైలురాయిని అధిగమించాడు. తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఘనత సాధించిన రెండో భారత బ్యాటర్‌గా ఈ లెఫ్ట్ హ్యాండర్ రికార్డు సృష్టించాడు. టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. విరాట్ 27 ఇన్నింగ్స్‌ల్లో 1,000 రన్స్ పూర్తి చేసుకోగా.. అభిషేక్ 28 ఇన్నింగ్స్‌ల్లో ఈ పొట్టి క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్న అభిషేక్ శర్మ పరుగుల ప్రవాహం కొనసాగుతోంది. ఐపీఎల్ విధ్వంసాన్ని అంతర్జాతీయ మ్యాచుల్లోనూ చూపిస్తున్న అభి.. ఈ ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 1,000 పరుగులు సాధించాడు. కోహ్లి టాప్‌లో ఉండగా.. కేల్ రాహుల్ (29 ఇన్నింగ్స్‌లు), సూర్యకుమార్ యాదవ్(31 ఇన్నింగ్స్‌లు), రోహిత్ శర్మ(40 ఇన్నింగ్స్‌లు)లు టాప్–5లో ఉన్నారు. బంతుల పరంగా చూస్తే అభిషేక్‌దే అగ్రస్థానం.ఈ డాషింగ్ బ్యాటర్ 528 బంతుల్లో వెయ్యి పరుగులు అందుకున్నాడు. సూర్యకుమార్ 573 బంతుల్లో, ఇంగ్లండ్ చిచ్చరపిడుగు ఫిల్ సాల్ట్ 599 బంతుల్లో ఈ ఫీట్ సాధించారు. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ 604 బంతుల్లో, ఆండ్రూ రస్సెల్(వెస్టిండీస్), ఫిన్ అలెన్(న్యూజిలాండ్)లు 609 బంతుల్లో వెయ్యి క్లబ్‌లో చేరారు.

# ఆసియాకప్ ట్రోఫీ వివాదం.. ఐసిసి కీలక నిర్ణయం.

ఆసియాకప్ ఫైనల్ జరిగి నెల రోజులు దాటినా.. టోర్నమెంట్ ట్రోఫీ వివాదం ఇంకా ఓ కొలిక్కి రాలేదు. ఈ టోర్నమెంట్ విజేతగా నిలిచిన భారత్.. ఎసిసి ఛైర్మన్ మోసిన్ నఖ్వీ నుంచి ట్రోఫీని అందుకొనేందుకు భారత క్రికెట్ జట్టు తిరస్కరించింది. నఖ్వీ కూడా ట్రోఫీ తానే ఇస్తానని పట్టుబట్టడంతో వివాదం కాస్త ముదిరింది. అయితే ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు ఐసిసి ముందుకొచ్చింది. శుక్రవారం జరిగిన ఐసిసి బోర్డు సమావేశంలో బిసిసిఐ ఆసియాకప్ విషయాన్ని ప్రస్తావించింది. ఆసియా కప్ ట్రోఫీ తమకు అందేలా చూడాలని ఐసిసిని కోరింది. దీంతో ఐసిసి ఈ సమస్య పరిష్కారం కోసం ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. బిఆర్ఎస్, కాంగ్రెస్ ఎవరు నిర్లక్ష్యం చేసినా తప్పే: కవిత ంటలవతీబితిబవఎవనిబి మరిన్నివార్తలు వీడియో స్ట్రీమింగ్ సేవలు బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ ఆర్థిక సలహా సేవలు ఆధ్యాత్మిక కంటెంట్ సినిమా టిక్కెట్లు బిసిసిఐ, పిసిబి రెండింటితోనూ సత్సంబంధాలు కలిగిన ఒమన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ పంకజ్ ఖిమ్జీని ఈ కమిటీకి నాయకత్వం వహించనున్నారు. ఐసిసి సమావేశానికి ముందు బిసిసిఐ నఖ్వీకి లేఖ రాసింది. ట్రోఫీ తమకు అందజేయాలని లేఖలో కోరింది. అయితే నవంబర్ 10న దుబాయ్‌లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ట్రోఫీని తానే అందిస్తానని నఖ్వీ సమాధానం ఇచ్చారు.

# అన్నం గంజిని వేస్ట్ గా పారబోయొద్దు- ఎన్నెన్నో ప్రయోజనాలు



సాధారణంగా అన్నం వండిన తర్వాత గంజిని పారబోస్తుంటాం. ఈ గంజిలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయని చాలామందికి తెలియదు. ఇది చర్మ ఆరోగ్యం, జీర్ణక్రియ, శరీరానికి తగినంత ఎనర్జీ వంటి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. వీటి ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. 1. మొటిమల నివారణ, చర్మం నిగారింపు: బియ్యం గంజి చర్మాన్ని కాంతివంతం చేయడానికి, మొటిమలను తగ్గించడానికి కొరియన్, జపనీస్ అందాల సంరక్షణలో విస్తృతంగా ఉపయోగిస్తారు. ఇందులో ఉండే విటమిన్లు, అమైనో ఆమ్లాలు మచ్చలను తొలగిస్తాయి. చర్మాన్ని మాయిశ్చరైజ్డ్ గా ఉంచుతాయి. దీన్ని కాళ్లు, చేతులపై అప్లై చేయడం వల్ల చర్మ రంధ్రాలు బిగుతుగా మారి, చర్మ ఆకృతి మరింత మెరుగుపడుతుంది. ముఖ్యంగా వేసవి కాలంలో బియ్యం గంజి తాగడం వల్ల శరీరానికి తేమ అందుతుంది. ఇందులో ఉండే స్టార్చ్ శరీరంలో నీటిని నిలుపుకోవడంలో సహాయపడుతుంది. ఫలితంగా డీహైడ్రేషన్ బారిన పడటాన్ని నివారించవచ్చు. ఇది సహజ ఎలక్ట్రోలైట్‌గా కూడా పనిచేస్తుంది. హానికారక ఎనర్జీ డ్రింక్స్‌కు మంచి ప్రత్యామ్నాయంగా నిలుస్తుంది. 3. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: బియ్యం గంజిలో అధిక మొత్తంలో రెసిస్టెంట్ స్టార్చ్ ఉంటుంది, ఇది ప్రేగులలో మంచి బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఇది అజీర్ణం, ఉబ్బరం, మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. పులియబెట్టిన బియ్యం గంజి ప్రోబయోటిక్‌గా పనిచేస్తుంది, ప్రేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. రాత్రిపూట బియ్యం గంజిని పులియబెట్టి, ఉదయం నల్ల ఉప్పుతో తాగడం దీనికి సులభమైన మార్గం4. శరీర వేడిని తగ్గిస్తుంది: బియ్యం సహజంగా శరీరాన్ని చల్లబరుస్తుంది. డయాబెటిస్, మెనోపాజ్ లేదా అధిక సూర్యరశ్మి కారణంగా శరీర వేడితో బాధపడేవారికి బియ్యం గంజి చాలా ప్రయోజనకరం. క్రమం తప్పకుండా బియ్యం గంజి తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత సమతుల్యంగా ఉంటుంది. వేడి సంబంధిత అసౌకర్యం నుండి ఉపశమనం లభిస్తుంది. 5. మూత్రనాళ ఇన్ఫెక్షన్ల నుండి ఉపశమనం: మూత్రనాళ ఇన్ఫెక్షన్ల వల్ల కలిగే మంటను తగ్గించడంలో బియ్యం గంజి ప్రభావం చూపుతుందని నమ్ముతారు. ఇది విషపదార్థాలను బయటకు పంపి, మూత్రనాళంలో చికాకును తగ్గిస్తుంది. ఉపశమనాన్ని కల్పిస్తుంది. 6. రుతుక్రమ నొప్పిని తగ్గిస్తుంది: రుతుక్రమ సమయంలో తీవ్రమైన తిమ్మిర్లు, ఉబ్బరం, అధిక రక్తస్రావంతో బాధపడే మహిళలకు బియ్యం గంజి ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి పొత్తికడుపు నొప్పిని తగ్గిస్తాయి. 7. సహజ శక్తి వర్ధకం: బియ్యం గంజి శక్తికి సహజ వనరు. ఇందులో కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి తక్షణ శక్తిని అందిస్తాయి. అనారోగ్యం నుండి కోలుకుంటున్న వారికి ఇది ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది. పోషకాలను తిరిగి నింపి, శరీరానికి తగినంత ఎనర్జీని అందిస్తుంది. వ్యాయామం తర్వాత లేదా అలసటగా ఉన్నప్పుడు ఈ గంజిని తాగడం వల్ల శక్తి స్థాయి పెరుగుతుంది. ' 8. పుష్కలంగా పోషకాలు: వండిన అన్నం గంజిలో విటమిన్ ః1, ః2, ః6 వంటివి పుష్కలంగా ఉంటాయి. ఇవి జీవక్రియ, మెదడు పనితీరుకు అవసరం. అలాగే, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు మొత్తం ఆరోగ్యానికి తోడ్పడతాయి. 9. రక్తపోటును నియంత్రణ: గంజిలోని పొటాషియం శరీరంలో సోడియం స్థాయిని సమతుల్యం చేస్తుంది. ఇది గుండె ఆరోగ్యానికి తోడ్పడి, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. దీనివల్ల శరీరం ఇన్ఫెక్షన్లు, వ్యాధుల నుండి రక్షించుకుంటుంది. 10. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది: గంజిలోని అధిక ఫైబర్ కంటెంట్ సులభంగా ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది. మొత్తం జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

# దగ్గు & జలుబుకు చెక్ పెట్టే "అల్లం మురబ్బా".. ఇంట్లోనే ఈజీగా ఎలా చేయాలంటే..!




అల్లం మురబ్బా.. పేరు కొత్తగా అనిపించినా కానీ తింటే మాత్రం మళ్లీ మళ్లీ తినాలి అనిపించడం మాత్రం పక్కా ఈ తరం వారికి దీని గురించి పెద్దగా తెలియక పోయినా 80, 90వ దశకంలో జన్మించిన వారికి మాత్రం బాగా తెలుసు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో తరచుగా కనిపించే ఈ వంటకంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్లు రెండూ పుష్కలంగా ఉంటాయి. అంతే కాకుండా అల్లం ప్రధానంగా ఉండడంతో దగ్గు, జలుబు, గొంతునొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. సాధారణంగా మురబ్బా అనేది నైరుతి ఆసియా, ఆగ్నేయ ఐరోపాలలో ఎక్కువగా కనిపించే వంట. మొదట్లో వాటితో జామ్ లాంటివి చేసేవారు. అయితే భారతదేశంలో కూడా ఇది పేరొందిన తర్వాత ఉసిరి, మామిడివంటి పండ్లతో చేయడం ప్రారంభించారు. రాను రాను అల్లం కలపడంతో ఇది అల్లం మిఠాయి, జింజర్ క్యాండీ, అల్లం మురబ్బా పేర్లతో ప్రాచుర్యంలోకి వచ్చింది. పిల్లలు, పెద్దలు ఇద్దరికీ ఇష్టపడే ఈ అల్లం మురబ్బాను ఇంట్లోనే సులభంగా, శుభ్రంగా తయారు చేసుకోవచ్చు. కేవలం నాలుగు సాధారణ పదార్థాలతో తయారవుతూ.. ఆరోగ్యానికి కూడా మేలు చేసే ఈ వంటకం తయారీకి ఏమేం పదార్థాలు కావాలి, ఎలా తయారు చేసుకోవాలో మీకోసం ప్రత్యేకంగా..కావాల్సిన పదార్థాలు.. అల్లం ముక్కలు - 1 కప్పు బెల్లం - ¾ కప్పు పంచదార - ¼ కప్పు యాలకుల పొడి - 1 టీ స్పూన్ కొద్దిగా నిమ్మరసం లేదా తేనె - రుచి కోసంతయారీ విధానం.. ముందుగా అల్లాన్ని శుభ్రంగా కడిగి, పై పొట్టు తీసేయాలి. ఆ తర్వాత చిన్న, సన్నని ముక్కలుగా కట్ చేసుకోవాలి. ( అల్లం ఎక్కువగా పాతది కాకుండా, కొద్దిగా మృదువుగా ఉన్నది తీసుకుంటే పేస్ట్ బాగా వస్తుంది) మిక్సీలో పంచదార వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. అదే మిక్సీలో అల్లం ముక్కలు, బెల్లం తురుము, పంచదార పొడి వేసి మెత్తగా పేస్ట్‌లా గ్రైండ్ చేసుకోవాలి. ( ఈ సమయంలో కావాలంటే రుచి కోసం చిటికెడు ఉప్పు వేసుకోవచ్చు ) ఇక పాన్‌లో కొద్దిగా నీరు పోసి.. ఆ పేస్ట్‌ను అందులో వేసి మెల్లగా కలుపుతూ ఉంచాలి. యాలకుల పొడి వేసి, ముదురు పాకం వచ్చేవరకు మరిగించాలి. సాధారణంగా ఇది 15–20 నిమిషాలు పడుతుంది. కొద్దిగా పాకాన్ని నీటిలో వేసి పరీక్షించండి. అది ముద్దలా కట్టుకుంటే, పాకం సిద్ధమైందని అర్థం. పాకం సిద్ధమైన తర్వాత స్టవ్ ఆఫ్ చేసి, ఒక చల్లని ప్లేట్‌లో చక్కెర పొడి చల్లి, పాకాన్ని వేసి సమంగా స్ప్రెడ్ చేయాలి. చివరిగా పాకం కొద్దిగా చల్లారిన తర్వాత మీకు నచ్చిన ఆకారాల్లో కట్ చేసుకుని, పూర్తిగా చల్లారిన తర్వాత గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేసుకోవాలి. ఫ్రిజ్‌లో ఉంచితే 2 నెలల వరకు నిల్వ ఉంటుంది. ఒటలవతీబితిబవఎవనిబి ఆరోగ్య ప్రయోజనాలు.. అల్లం మురబ్బా జీర్ణక్రియకు సహాయపడుతుంది. వాంతులు, జలుబు, గొంతు నొప్పి వంటి సమస్యలను తగ్గిస్తుంది. శరీరానికి ఉష్ణం ఇవ్వడం ద్వారా చలికాలంలో రక్షణగా ఉంటుంది. సహజ శక్తిని పెంచే ఈ వంటకం.. బెల్లం, అల్లం కలయికతో రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయిని మెరుగుపరుస్తుంది.

# పాలు తాగితే గుండెపోటు రిస్క్ పెరుగుతుందా?

గత దశాబ్దాలుగా ఫ్యాట్ అధికంగా ఉన్న పాలు గుండె ఆరోగ్యానికి హానికరమనే అభిప్రాయం అధికంగా ఉంది. ఇవి కొలెస్ట్రాల్‌ను పెంచి ధమనులలో పేరుకుపోతాయని భావించేవారు. అయితే తాజాగా వెలువడిన ఓ కొత్త అధ్యయనం ఈ పాత ఆలోచనను కొంతవరకు మార్చేసింది. ఫుల్-ఫ్యాట్ పాలు గుండెకు నష్టం కలిగించకపోగా.. రక్షణ కూడా ఇవ్వవచ్చని ఈ అధ్యయనం సూచిస్తోంది. ం. ఈ అధ్యయనంలో 1980వ దశకం మధ్యకాలం నుంచి 25 ఏళ్ల పాటు 3 వేల మందికి పైగా వ్యక్తులను పరిశోధకులు అనుసరించారు. యుక్తవయస్సులో పాలు, పాల ఉత్పత్తుల వినియోగం గుండె ధమనులలో కాల్షియం పేరుకుపోవడానికి ఎలా సంబంధం కలిగి ఉందో పరిశీలించడం ఈ అధ్యయనం ముఖ్య లక్ష్యం. ధమనులలో కాల్షియం పేరుకుపోవడం గుండె జబ్బులకు తొలి సంకేతం కావచ్చు. పరిశోధకులు 3,110 మంది పాల్గొన్నవారిలో 904 మందిలో కాలక్రమేణా కాల్షియం పేరుకుపోయినట్లు గుర్తించారు. అయితే వారి ఆహారపు అలవాట్లను విశ్లేషించినప్పుడు ఎక్కువ ఫుల్-ఫ్యాట్ పాలు, పెరుగు లేదా చీజ్ తీసుకునే వారిలో ధమనుల నష్టం తక్కువగా కనిపించింది. సాధారణంగా చెప్పాలంటే తక్కువ కొవ్వు లేదా తక్కువ పాల ఉత్పత్తులు తీసుకునే వారితో పోలిస్తే నియమితంగా పూర్తి కొవ్వు పాల ఉత్పత్తులు తీసుకునే వారి ధమనులలో కాల్షియం పేరుకుపోయే అవకాశం తక్కువగా ఉందని పరిశోధకులు కనుగొన్నారు. పాల కొవ్వు అంత ప్రమాదకరం కాదా? పూర్వకాలంలో పాలలోని కొవ్వు కొలెస్ట్రాల్‌ను పెంచి గుండె జబ్బులకు దారితీస్తుందని భావించేవారు. అయితే మానవ శరీరం అంత సరళమైనది కాదు. ఫుల్-ఫ్యాట్ పాల ఉత్పత్తులలో అనేక రకాల కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. వీటిలో కొన్ని ఊఆఒ కొలెస్ట్రాల్‌ను (మంచి కొలెస్ట్రాల్) పెంచేవిగా, ఇన్ఫ్లమేషన్‌ను (వాపు) తగ్గించేవిగా ఉండవచ్చు. ఇవి గుండె ఆరోగ్యానికి చాలా ఆరోగ్య ప్రయోజనం కలిగిస్తాయి. ఎక్కువ పాల ఉత్పత్తులు తీసుకునే వారిలో బాడీ మాస్ ఇండెక్స్ కూడా కొంచెం తక్కువగా ఉన్నట్లు కనుగొనబడింది. దీని అర్థం, పాల ఉత్పత్తులు తినడం వల్ల త్వరగా కడుపు నిండిన భావన కలుగుతుంది. దీనివల్ల వారు మొత్తం ఆహారంలో అతిగా తినడం) మానేస్తారని పరిశోధకులు భావిస్తున్నారు. నిపుణుల సలహా ఈ అధ్యయనం కేవలం సంబంధాన్ని మాత్రమే చూపుతుంది, కానీ కారణాన్ని నిరూపించలేదు. అంటే, ఫుల్-ఫ్యాట్ పాలు తాగడం వల్ల గుండె నేరుగా ఆరోగ్యంగా ఉంటుందని దీని ద్వారా నిరూపితం కాలేదు. గుండె ఆరోగ్యంపై ఆహారం, జన్యువులు, శారీరక శ్రమ వంటి అనేక అంశాలు ప్రభావం చూపుతాయి. నిపుణులు ఇప్పుడు కేవలం కొవ్వుపై దృష్టి పెట్టకుండా, మొత్తం ఆహారపు నమూనాపై దృష్టి సారించాలని సలహా ఇస్తున్నారు. పాల ఉత్పత్తుల వినియోగం సమతుల్యమైన, పోషకాలు అధికంగా ఉండే ఆహారంలో భాగమై ఉ





# లివర్ ఆరోగ్యాన్ని పెంచే బెస్ట్ డ్రింక్స్..టాక్సిన్లు క్లీన్..!!



కాలేయం శరీరంలో కీలకమైన భాగం. మనం ఆరోగ్యంగా ఉండాలంటే ముఖ్యంగా లివర్ ఆరోగ్యంగా ఉండాలి. కానీ, మద్యపానం, మారిన ఆహారపు అలవాట్ల వల్ల కాలేయంలో అనేక సమస్యలు వస్తు న్నాయి. ముఖ్యంగా ట్యాక్సిన్స్ పేరుకుపోయి కాలేయం ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. కాలేయం సరిగ్గా పనిచేయనప్పుడు, మొత్తం ఆరోగ్యం దెబ్బతింటుంది. కాలేయానికి ఎప్పటికప్పుడు శక్తిని అందిస్తూ శుభ్రం చేయటానికి మన ఇంట్లోనే బెస్ట్ డ్రింక్స్ ఉ న్నాయి. వీటి ద్వారా లివర్ ను పూర్తిగా ఆరోగ్యవంతంగా ఉంచుకొనే అవకాశం ఉంటుంది.కాలేయం మన రక్తం నుండి విషాన్ని, వ్యర్థాలను తొలగించి ఇది మనల్ని ఆరోగ్యంగా ఉంచు తుంది. కాలేయ ఆరోగ్యానికి బీట్‌రూట్ రసం సహాయపడుతుంది. ఇందులో ఉన్న యాంటీ ఆక్సి డెంట్లు, బీటాలైన్స్ కాలేయాన్ని ఆక్సీకరణ ఒత్తిడి, వాపు నుండి రక్షిస్తాయి, అలాగే నైట్రేట్స్ రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గిస్తాయి. బీట్‌రూట్ రసం దానిలోని పోషక విలువలు, కొవ్వు తగ్గించే లక్షణాల వల్ల కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఫ్యాటీ లివర్ వ్యాధికి కాఫీ సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. మితంగా కాఫీ తాగడం వల్ల ఫైబ్రోసిస్, సిర్రోసిస్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. గ్రీన్ టీ కాలేయానికి మేలు చేస్తుంది, ఎందుకంటే దీనిలోని యాంటీఆక్సిడెంట్లు కొవ్వు పేరుకుపోవడాన్ని, మంటను తగ్గించడంలో సహాయపడతాయి. గ్రీన్ టీ తాగడం వల్ల కాలేయ పనితీరు మెరుగుపడుతుంది.అదే విధంగా అల్లంలో ఉండే శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు శరీరంలోని వాపును తగ్గించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా అల్లం టీ సేవించడం ద్వారా కాలేయంలో పేరుకు పోయిన కొవ్వును కరిగించే ప్రక్రియ వేగవంతమవుతుంది. రోజు ఒకసారి అల్పాహారానికి ముందు తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. ఇక.. అదే విధంగా ఉసిరి లో విటమిన్ అ అధికంగా ఉంటుంది. ఇది కాలేయ కణాల పనితీరును మెరుగుపరచడంలో దోహదపడుతుంది. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో ఉసిరి రసం తీసుకుంటే కాలేయాన్ని శుభ్రంగా ఉంచేందుకు ఉపయో గపడుతుంది. వెచ్చని పాలలో కొద్దిగా పసుపు కలిపి తాగడం వల్ల కాలేయ కణాల పునరుత్పత్తి వేగంగా జరుగుతుంది. ఇది శరీరాన్ని శుద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. నిద్రకు ముందు ఇది తాగితే మరింత ప్రయోజనం ఉంటుంది. అయితే, లివర్ కు సంబంధించి ఎలాంటి సమస్య కనిపించినా వైద్యుడిని సంప్రదించటం అవసరం.




# పెద్ది సాంగ్ రెస్పాన్స్ ఎలా ఉంది?



రామ్ చరణ్, బుచ్చిబాబు, ఏ.ఆర్. రెహమాన్.. ఈ ముగ్గురి కాంబినేషన్‌లో వస్తున్న 'పెద్ది' (ఖీఅ16)పై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ అంచనాల మధ్య, సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ "చికిరి చికిరి" విడుదలైంది. ఈ పాటకు ప్రేక్షకుల నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందన్న ఆసక్తి అందరిలోనూ కనిపించింది. 24 గంటలు గడిచేసరికి, ఈ పాటకు సంబంధించిన గణాంకాలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. మొదటి 24 గంటల్లో ఈ పాట యూట్యూబ్‌లో ఆకట్టుకునే నంబర్లను నమోదు చేసింది. అన్ని భాషల్లో కలిపి ఈ పాట 29.19 మిలియన్ వ్యూస్‌ను సాధించినట్లు మేకర్స్ ప్రకటించారు. ఇది సౌత్ ఇండియా సినిమా పాటల పరంగా ఒక బలమైన ఓపెనింగ్ అని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ వ్యూస్ ద్వారా 'పెద్ది' సినిమాకు ఉన్న హైప్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. వ్యూస్ మాత్రమే కాదు, లైక్స్ పరంగా కూడా ఈ పాట గట్టిగానే రిజిస్టర్ అయింది. మొదటి 24 గంటల్లోనే "చికిరి చికిరి" సాంగ్ 676.4ఐ (6.7 లక్షలకు పైగా) లైక్స్‌ను దక్కించుకుంది. ఇది తెలుగు ఫిలిం ఇండస్ట్రీ చరిత్రలో టాప్ 4వ స్థానం కావడం గమనార్హం. ఈ రేంజ్ నంబర్లకు ప్రధాన కారణం రామ్ చరణ్ అని స్పష్టంగా తెలుస్తోంది. ఆయన కొత్త రగ్గడ్ లుక్, జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో వేసిన ఎనర్జిటిక్ డ్యాన్స్ స్టెప్స్ విజువల్‌గా పాటను మరో స్థాయికి తీసుకెళ్లాయి. చాలా కాలం తర్వాత చరణ్ నుంచి ఫ్యాన్స్ కోరుకునే డ్యాన్స్ మూమెంట్స్ దొరకడంతో, విజువల్స్‌కు భారీ రెస్పాన్స్ వస్తోంది.అయితే, ఆడియో పరంగా ఇది మిక్స్ డ్ టాక్ ని అందుకుంటోంది. ఇది ఏ.ఆర్. రెహమాన్ మార్క్ సాంగ్ అని, విన్న వెంటనే కాకుండా, వినగా వినగా ఎక్కే (స్లో పాయిజన్) మెలోడీ అని కొందరు అభిప్రాయపడుతున్నారు. మోహిత్ చౌహాన్ సాఫ్ట్ వాయిస్‌ను ఇలాంటి పక్కా రూరల్ పాటకు వాడటం ఒక కొత్త ప్రయోగం. మొత్తంగా చూస్తే, "చికిరి చికిరి" ఆడియో ఒక ప్రయోగంలా ఉన్నప్పటికీ, రామ్ చరణ్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, డ్యాన్స్.. ఆ ప్రయోగాన్ని కూడా సక్సెస్ వైపు నడిపించాయి. ఆడియో విజువల్స్ కలిసి పాటను పెద్ద హిట్ చేశాయి. 2026లో రానున్న సినిమాకు ఈ ఫస్ట్ సింగిల్ ఒక సాలిడ్ బేస్‌మెంట్ వేసిందని చెప్పొచ్చు.

# తనూజకి సపోర్ట్ గా శ్రీజ.. పర్సనల్ టార్గెట్ అంటూ కామెంట్..!

: బిగ్ బాస్ సీజన్ 9లో దమ్ము శ్రీజ ఉన్నన్నాళ్లు హంగామా చేసింది. ఆమె ఐదో వారం వైల్డ్ కార్డ్స్ వచ్చిన తర్వాత ఎలిమినేట్ అయినా కూడా మళ్లీ రీ ఎంట్రీ ఛాన్స్ పట్టేసింది. ఐతే ఆడియన్స్ మాత్రం ఆమె రీ ఎంట్రీ అవసరం లేదని భరణికి ఓటు వేశారు. ఐతే భరణిని హౌస్ లోకి తీసుకెళ్లేందుకే తనని వాడుకున్నారని శ్రీజ బయటకు వచ్చాక ఒక స్పెషల్ వీడియో చేసింది. హౌస్ లో ప్రతి విషయం మీద అవసరం ఉన్నా లేకపోయినా ఆర్గ్యుమెంట్స్ చేస్తుందని శ్రీజ మీద చాలా కంప్లైంట్స్ ఉన్నాయి. అందువల్లే ఆమె రీ ఎంట్రీ ఇస్తున్నా కూడా సేవ్ చేసే వారికన్నా వద్దనుకున్న వారే భరణికి ఓటేశారు. నామినేషన్స్ టైంలో వెళ్లి కళ్యాణ్ ని నామినేట్.. ఐతే హౌస్ లో నామినేషన్స్ టైంలో వెళ్లి కళ్యాణ్ ని నామినేట్ చేసి చెప్పాల్సిన దాన్ని చెప్పిన శ్రీజ తనూజ మీద కూడా ఫైర్ అయ్యింది. ఐతే ఆఫ్టర్ ఎలిమినేషన్ బయట నుంచి ఆట చూస్తున్న శ్రీజ తన డెసిషన్ మార్చుకున్నట్టు కనిపిస్తుంది. నిన్న జరిగిన కెప్టెన్సీ టాస్క్ లో దివ్య తనూజని ఎలిమినేట్ చేయడంపై తనూజకి సపోర్ట్ చేస్తూ దివ్య పర్సనల్ టార్గెట్ తోనే తనూజని తీసిందని. ఆమె తనూజ మీద గ్రడ్జ్ పెట్టుకుందని సోషల్ మీడియాలో కామెంట్ పెట్టింది. తనూజ కు సారీ చెబుతూ దివ్య కావాలనే ఇలా చేసిందని రాసుకొచ్చింది శ్రీజ. దాదాపు నిన్న దివ్య చేసిన పని చూస్తే అందరు కూడా ఇదే క్లారిటీతో ఉన్నారు. తనూజ గురించి అందరు పాజిటివ్ గా చెబుతున్నారన్న ఆలోచనతోనో.. లేక ఆమెను టార్గెట్ చేయాలనే ఉద్దేశ్యమో కాని దివ్య నిన్న ముందు తనూజని సేఫ్ చేస్తానని చెప్పి ఇలా అర్ధాంతరంగా తీసేయడం మాత్రం ఆడియన్స్ కి షాక్ ఇచ్చింది. దివ్య ఏం చేసినా సపోర్ట్ చేసే భరణి కూడా తనూజని తీసినందుకు దివ్య మీద సీరియస్ గా ఉన్నాడు. శ్రీజ సపోర్ట్ తో తనూజ మరింత బలంగా.. మొత్తానికి శ్రీజ సపోర్ట్ తో తనూజ మరింత బలంగా మారుతుందని చెప్పొచ్చు. ఐతే హౌస్ లోకి అగ్నిపరీక్ష ద్వారా కామనర్ గా వెళ్లిన శ్రీజ తనతోటి కామనర్స్ కళ్యాణ్, డీమాన్ పవన్ ఇద్దరికి సపోర్ట్ గా ఉంది. ముఖ్యంగా కళ్యాణ్ అంటే తనకు పర్సనల్ గా ఇష్టం కాబట్టి అతన్ని సపోర్ట్ చేస్తుంది. తాజాగా కెప్టెన్సీ టాస్క్ అయ్యాక తనూజ కి పాజిటివ్ గా పోస్ట్ పెట్టడంతో ఈ సీజన్ తనూజ టాప్ ప్లేస్ కి కన్ ఫర్మ్ అనేలా ఇండికేషన్స్ బలంగా మారుతున్నాయి.



# ఓటీటీ స్ట్రీమింగ్ కి సిద్ధం అయిన కే- ర్యాంప్.. ఎప్పుడు, ఎక్కడంటే?

: ఈ మధ్యకాలంలో చాలా సినిమాలు అలా థియేటర్లలో విడుదలవుతాయో లేదో ఇలా ఓటీటీలోకి వచ్చి ప్రేక్షకులకు మంచి ఎంటర్టైన్మెంట్ అందిస్తున్న విషయం తెలిసిందే. ఫ్యామిలీ, ఎమోషనల్, హారర్ , క్రైమ్, సస్పెన్స్, థ్రిల్లర్, కామెడీ ఇలా జోనర్ ఏదైనా సరే ఇంట్లో కూర్చొని ఫ్యామిలీతో సంతోషంగా సినిమా చూసే వీలు కల్పిస్తున్నాయి ఓటీటీ ప్లాట్ ఫారమ్స్. అంతేకాదు అటు నిర్మాతలు కూడా థియేటర్లలో తమ సినిమాను విడుదలకు ముందే ఓటీటీలకు సినిమా హక్కులను ఇచ్చేసి అటు భారీగా ఆదాయాన్ని పొందుతున్నారు. ఇక ఇప్పుడు థియేటర్లలో సందడి చేయడానికి ఓటీటీలోకి రాబోతున్న మరో చిత్రం కే ర్యాంఎకిరణ్ అబ్బవరం హీరోగా.. యుక్తి తరేజ హీరోయిన్ గా రొమాంటిక్ లవ్ డ్రామాగా తెరకెక్కిన చిత్రం కే ర్యాంప్. జైన్స్ నాని తొలి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులను బాగా మెప్పించింది. అయితే ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ రిలీజ్ కు సిద్ధమైంది. ఈ మేరకు ప్రముఖ ఓటీటీ ప్లాట్ఫామ్ అధికారిక ప్రకటన చేస్తూ ఒక పోస్టర్ పంచుకుంది. ప్రముఖ ఆహా ఓటీటీ ప్లాట్ఫామ్ ఈ సినిమా హక్కులను ఫ్యాన్సీ ధరకు దక్కించుకోగా.. నవంబర్ 15వ తేదీ నుండి స్ట్రీమింగ్ కి రాబోతున్నట్లు అధికారికంగా స్పష్టం చేసింది. థియేటర్లలో ప్రేక్షకులను అలరించిన ఈ సినిమా ఇటు ఓటీటీ లో యువతను ఏ విధంగా ఆకట్టుకుంటుందో చూడాలి. కే ర్యాంప్ సినిమా స్టోరీ విషయానికి వస్తే.. కుమార్ అబ్బవరం (కిరణ్ అబ్బవరం) ధనికుల కుటుంబంలో జన్మిస్తాడు. కానీ పుట్టుకతోనే తల్లి కోల్పోవడంతో తల్లి లేదనే కారణంతో గారాబంగా పెంచుతారు తండ్రి కృష్ణ (సాయికుమార్). చిన్నతనం నుంచి చదువు, సంధ్యా లేకుండా కాలాన్ని వెల్లదీస్తూ ఉంటాడు. ఎన్ని విధాలుగా చెప్పినా కొడుకులో మార్పు రాకపోవడంతో మేనేజ్మెంట్ సీట్ కొని మరీ కేరళ పంపిస్తాడు కృష్ణ. అక్కడ ఒక రాత్రి తాగి పడిపోయిన కుమార్ ఊపిరి అందక ఇబ్బంది పడుతుంటే.. ఆ సమయంలో ఊపిరి అందించి అతడికి ప్రాణం పోస్తుంది మెర్సీ జాయ్ (యుక్తి తరేజ). ఆమె కూడా కుమార్ చదివే కాలేజీలోనే చదువుతూ ఉంటుంది. అలా ఇద్దరు ప్రేమలో పడతారు. అయితే ఆమెకి పోస్ట్ ట్రోమాటిక్ స్ట్రెస్ డిసార్డర్ అనే ఒక సైకలాజికల్ సమస్య ఉంటుంది. దీని లక్షణం ఎవరైనా ప్రామిస్ చేసి తప్పితే.. తాను చెప్పినట్టు చేయకపోతే వెంటనే చనిపోవడానికి కూడా సిద్ధమవుతూ ఉంటుంది. అలాంటి మెర్సీ అసలు మాట మీద నిలబడని కుమార్ ప్రేమలో పడుతుంది. అప్పటినుంచి కుమార్ కి అసలైన కష్టాలు మొదలవుతాయి. మెర్సీ పిచ్చి భరించలేక ఆమెకు బ్రేకప్ చెప్పాలనుకుంటాడు.. ప్రతి చిన్న విషయానికి కుమార్ ను టార్చర్ చేస్తూ ఉంటుంది. మరి ఈ టార్చర్ నుంచి కుమార్ బయటపడ్డారా? మెర్సీ పిచ్చితో కథ ఎలాంటి మలుపులు తిరిగింది? చివరికి మెర్సీ జబ్బు నయమైందా? ఇలా పలు విషయాలు తెలియాలి అంటే సినిమా చూడాల్సిందే.






# స్టార్ల కాల్షీట్స్ ను డిస్ట్రబ్ చేస్తున్న డార్లింగ్



ప్రకృతిలో ఎక్కడో జరిగే ఓ మూమెంట్ మరెక్కడో జరిగే ఇంకో మూమెంట్ ను డిసైడ్ చేస్తుందని ఓ సినిమాలో డైలాగుంది. ఈ విషయం అక్షరాలా నిజమని చాలా విషయాలు ప్రూవ్ చేశాయి. ఇండస్ట్రీలో సినిమాలు కూడా అంతే. ఓ సినిమా వల్ల మరెన్నో సినిమాలు ఆలస్యమవుతూ ఉంటాయి. ఒక సినిమా ఆలస్యమైతే ఆ ఎఫెక్ట్ మిగిలిన సినిమాలపై పడుతుంది. రాజా సాబ్ వల్ల లేటైన ఫౌజీ, స్పిరిట్ అసలు విషయానికొస్తే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ లైనప్ లో పలు ప్రాజెక్టులున్నాయి. ప్రభాస్ చేస్తున్న సినిమాల్లో ఓ మూవీ లేటవడంతో ఆ ఎఫెక్ట్ తన లైనప్ లోని మిగిలిన సినిమాలపై పడింది. మారుతి దర్శకత్వంలో చేస్తున్న ది రాజా సాబ్ షూటింగ్ లేటవడం వల్ల హను రాఘవపూడితో చేస్తున్న ఫౌజి షూటింగ్ లేటైంది. ఈ రెండింటి వల్ల సందీప్ రెడ్డి వంగా స్పిరిట్ కూడా ఆలస్యమైంది.బల్క్ లో కాల్షీట్స్ కోరుతున్న సందీప్ ప్రభాస్ తో కలిసి స్పిరిట్ ను సెట్స్ పైకి తీసుకెళ్లడానికి సమ్మర్ నుంచే సందీప్ రెడ్డి వంగా వెయిట్ చేస్తున్నారు. ప్రస్తుతం రెండు సినిమాలను సమాంతరంగా షూటింగ్ చేస్తున్న ప్రభాస్, స్పిరిట్ సినిమా కోసం తన అన్ని కమిట్‌మెంట్స్ ను పూర్తి చేసుకుని కాల్షీట్స్ మొత్తాన్ని స్పిరిట్ కోసమే కేటాయించాలని కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభాస్ కూడా సందీప్ రెడ్డి వంగాకు హామీ ఇచ్చారు. త్వరలోనే స్పిరిట్ షూటింగ్ మొదలవనుంది. స్పిరిట్ కారణంగా లేటవుతున్న కల్కి2 ఈ కారణంతో కల్కి2 షూటింగ్ లేటవుతుంది. ఇప్పటికే నాగ్ అశ్విన్ కల్కి2 స్క్రిప్ట్ వర్క్ ను పూర్తి చేసి ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ ను కూడా ముగించారు. కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్ తో ముందుగా ఈ సీక్వెల్ షూటింగ్ ను మొదలుపెడితే తర్వాత ప్రభాస్ షూటింగ్ లో జాయిన్ అవుతారులే అనుకున్నారు కానీ ఇప్పుడు ప్రభాస్ మరో ఏడాది పాటూ బిజీగా ఉండటంతో కల్కి సీక్వెల్ లేటవుతుందిఆల్రెడీ కల్కి కోసం తన కాల్షీట్స్ ను కేటాయించిన కమల్ హాసన్ ఆ డేట్స్ ను రీసెంట్ గా సైన్ చేసిన తమిళ ప్రాజెక్టులకు కేటాయించగా, అమితాబ్ బచ్చన్ కూడా కల్కి సీక్వెల్ కోసం కేటాయించిన డేట్స్ ను పక్కనపెట్టి మరీ వేరే కమిట్‌మెంట్స్ కు వెళ్లారు. ఫౌజీ, స్పిరిట్ సినిమాలను పూర్తి చేసి ప్రభాస్ తిరిగి కల్కి సీక్వెల్ కోసం డేట్స్ ను కేటాయించినప్పుడు తిరిగి కమల్, అమితాబ్ డేట్స్ ను తీసుకోవాలని మేకర్స్ డిసైడ్ అయ్యారట.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**